వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 24, నవంబర్ 2024 | 16 పేజీలు

## డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి


జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

16లో..

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం



ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేకదృష్టి
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :** సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానం లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదారాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ అక్కేశ్వర్ రావు గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

16 లో..

## చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.571 కోట్ల కేటాయింపు..


రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు

16లో...

**కాటారం, ప్రభాతవార్త:** చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.571 కోట్ల కేటాయింపు. రెండేళ్లలో 45 వేల ఎకరాలకు సాగునీరుమంథని శాసనసభ నియోజకవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది.

## మృతుల కుంటుంబాలకు అండగా ఉంటాం

హంతకులను కఠినంగా శిక్షిస్తాం

మావోయిస్టుల చేతిలో మృతి చెందిన ఉయిక రమేష్, ఉయిక అర్జున్‌ల కుటుంబాలను పరామర్శ..

ప్రభుత్వ ఉద్యోగం ఎక్స్ గ్రేషియా త్వరితగతిన అందేలా చేస్తానని హామీ..

పిల్లల చదువు కోసం తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని మాట ఇచ్చినజిల్లా ఎస్పి శబరీష్



8లో..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్‌లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు.


జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

16లో..

# బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

*గార్ల, నవంబర్23 (ప్రభాతవార్త):* మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఎస్‌కెఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కట్టెబోయిన శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గుగులోత్ సక్రు, అబ్బిర వెంకన్న అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక జెఏసి పిలుపులో భాగంగా శనివారం నెహ్రూ సెంటర్‌లో నిరసన రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రైతుపండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదని, రుణమాఫి, రైతుభరోసా, భీమా వంటి సౌకర్యాలు లేకుండా పోయింది కాని కార్పోరేట్ కంపెనీలకు 16లక్షలకోట్లు మాఫి చేసి భుజం వేస్తున్నారన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11యేండ్లు కావస్తున్నా



నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక నానాఅవస్థలు పడుతున్నారని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు అమలు చేయక మోసం చేయడమేనిఅన్నారు. అన్నిపంటలకు ఉత్పత్తి ఖర్చులకు 50శాతం కలిపి మద్దతు ఇవ్వాలని, రైతులందరికి రుణమాఫి చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం 10వేలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగసంస్థలు రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్‌లను ప్రవేటికరించవద్దని, బుట్టదాకలైన భూసేకరణ చట్టం 2013ను తిరిగి దాన్ని అమలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అటవిహక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు 10ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి 200రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు 600ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అలవాల సత్యవతి, జంపాల వెంకన్న, కందునూరి ఈశ్వరలింగం, గుడిచుట్టు శంకర్, వంగూరి వెంకటేశ్వర్లు, అలవాల రామకృష్ణ, గాజుల గణేష్, భూక్యాహరినాయక్, శంకర్, బాగం లోకేశ్వరావు, సంగు నాగరాజు, మల్లెలనాగమణి, మాన్య, వడ్డెపూడి మల్లయ్య, సిహెచ్ గణేష్, జడశ్రీను, వంగూరిపద్మ, మాన్య డబ్బాప్రవీణ్, తదితరులున్నారు.

## అథ్లెటిక్‌లో ప్రథమస్థానంలో నిలిచిన నిర్మలాస్కూల్ చిన్నారులు

*గార్ల, నవంబర్23 (ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లాలో గతరెండు రోజుల క్రితం జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్ విభాగంలో మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్ చిన్నారులు చక్కటి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల యాజమాన్యం శనివారం తెలిపింది. నిర్మల స్కూల్‌లో చదువుతున్న మర్రిగూడెం గ్రామానికి చెందిన ధావన్‌నాయక్, సిద్ది వినాయక్,లు జిల్లాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ జర్లీన్ హర్షం వ్యక్తం చేస్తు చిన్నారులను అభినందించి ప్రోత్సహించారు. విద్యార్థులు విద్యతో పాటు అన్నిరంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. పాఠశాలలో క్రీడామైదాన్ని ఏర్పాటుతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తు చదువుతో పాటు క్రీడలలో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అతిచిన్న వయస్సులోనే అథ్లెటిక్స్ విభాగంలో జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలవడం గర్వంగా ఉందని, పిల్లలకు విద్యతో పాటు క్రీడల్లో చక్కటి భవిష్యత్ ఉందని ఉన్నతస్థాయికి ఎదగాలని అభినందిస్తు ఆకాంక్షించారు. పిఈటి శేఖర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు

*మరిపెడ,నవంబర్23,(ప్రభాతవార్త):* పట్టుదల ఉంటే ఎంతటి కష్టతరమైన పనినైనా సాధించొచ్చని మరిపెడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.జీవన్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, కళాశాలలో ఉన్న విద్యార్థులు ఒక గోల్ సెట్ చేసుకోవాలని దాని కోసం నిరంతరం కష్టపడాలన్నారు. పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి, గ్రూప్‌పై ప్రత్యేక టార్గెట్స్ ఉంచాలని, రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులను ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడేవిధంగా కృషిచేస్తామన్నారు. పేపర్-2, పేపర్ -4సిలబస్‌పై అవగాహన కలిగి ఉన్నట్లైతే పరీక్షల్లో విజయం సాధ్యమవుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి, నర్సింహారావు, సరేందర్‌రెడ్డి, యాకుబ్, రమాదేవి, కొమరయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చికుక్కల దాడిలో జర్నలిస్టులకు తీవ్రగాయాలు

*మరిపెడ,నవంబర్23,(ప్రభాతవార్త):*



పిచ్చికుక్కలు దాడిచేసిన ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ కేంద్రంలోని కార్గిల్ స్థూపం వద్ద వివిధ పనుల నిమిత్తం నిలిచి ఉన్న వ్యక్తులపై పిచ్చికుక్కలు ఒక్కసారిగా దాడి చేసింది. ఈ దాడిలో మరిపెడ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ మెరుగు సంజీవ, మాలోతు అనిల్, ధరావత్ కొమురెల్లి, బానోత్ నాగులు, దుర్గాప్రసాద్, మరోకరు ఖమ్మం జిల్లాకు చెందిన బొబ్బ సంజీవరెడ్డిలకు తీవ్ర గాయాలైయ్యాయి. గాయపడిన వారికి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవినాయక్ చికిత్స చేసి యాంటీ వ్యాక్సిన్‌ను వేశారు. అనంతరం డాక్టర్ రవి మాట్లాడుతూ మున్సిపాలిటిలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఒంటరిగా వెళ్లే పాదాచారులపై దాడులకు దిగుతున్నాయన్నారు. అనుకోకుండా కుక్క కాటు వేస్తే వెంటనే పిహెచ్‌సికి రావాలన్నారు. వీది కుక్కల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుక్కకాటు బాధితులు మాట్లాడుతూ మున్సిపాలిటి అధికారులు చొరవ తీసుకొని వీది కుక్కలను కట్టడిచేసి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని కోరారు.

## దేశ జనగణనలో బిసి కులగణన చేయాలి

**-జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామరాజు**

*మహబూబాబాద్ టౌన్,నవంబర్23,(ప్రభాతవార్త):* దేశ గణనలో బిసి కులగణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఈ నెల 25న హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరుగనున్న బిసిల



సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా ఉన్న బిసిలు అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురయ్యారన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపులో, విద్యా, ఉద్యోగ పదోన్నతుల్లో తీవ్ర అసమానతలు, అవమానాలే బిసిలకు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కేంద్రంలో ఒక్క బిసి మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ చర్య బిసిల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని ఎద్దేవా చేశారు. చట్టసభల్లో బిసిలకు రిజర్వుడు స్థానాలను కేటాయించాలని అన్నారు. ఐక్యతే మన బలమని పోరాటమే మన ఆయుధమని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, బండోజు ఉపేంద్రచారి, చిత్తారి సోమన్న, ఫైండ్ల యాకయ్య, నల్ల అవేశ్‌కుమార్, తోట సురేష్, విక్రమ్, శ్రీనివాస్, కోలా సత్యం, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

*కురవి,నవంబర్23,(ప్రభాతవార్త):*




కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని సిపియంపార్టీ కార్యాలయంలో కడియం సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రబిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వాలంభనను తాకట్టుపెడుతుందని విమర్శించారు. జాతీయ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశి, విదేశి కార్పోరేట్లకు విక్రయిస్తుందని మండిపడ్డారు. రైతాంగానికి ఇచ్చిన హామిలను విస్మరించారన్నారు. కేంద్రప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 25న మండల, 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, పొతుగంటి మల్లయ్య, పాపయ్య, మల్సూర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండించాలి

*బయ్యారం,నవంబర్23,(ప్రభాతవార్త):*



కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని గౌని ఐలయ్య అన్నారు. శనివారం బైక్ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేస్తామని స్వాక్షాత్తు పార్లమెంట్‌లో చెప్పి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు రద్దుచేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. 44లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. తక్షణమే నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు నీరు రోళ్లపాడు ద్వారా బయ్యారం చెరువకు అనుసంధానం చేయాలని, కనీస మద్దతు ధర చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న జిల్లాకేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష నాయకులు చిన్నచంద్రన్న, మండా రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు, పుమయ్య, శ్రీను, వల్లాల వెంకన్న, బిల్లకంటి సూర్యం, ఎస్.కె మధార్, తిరుమలేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్‌షిప్‌లో వెండిపతకాలు సాధించిన సానియా

*మహబూబాబాద్,నవంబర్23,(ప్రభాతవార్త):*



జిల్లాకేంద్రంలోని స్థానిక మహర్షి విద్యాలయంలో 3వ తరగతి చదువుతున్న ఈదులపూసపల్లికి చెందిన షబ్బీర్-సుల్తానాల కుమార్తె మహ్మద్ సానియా ఈ నెల 7నుండి 10వరకు గోవాలో జరిగిన 24వ ఎఫ్‌ఎస్‌కె చాంపియన్‌షిప్ అండర్ 10 విభాగంలో రెండు వెండి పథకాలు సాధించింది. ఈ పోటీల్లో 25దేశాలు పాల్గొనగా సానియా తన ప్రతిభ కనబర్చి పథకాలు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినితో పాటు స్పార్క్ కరాటే అకాడమి మాస్టర్ ఎం.డి అమీర్‌పాషాను అభినందించారు.

# చోరికేసులో ముగ్గురు అరెస్టు

## -రిమాండ్‌కు తరలింపు

దుగ్గొండి, నవంబర్ 23, (ప్రభాతవార్త)

దొంగతనం కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దుగ్గొండి రూరల్ సిఐ సాయిరమణ తెలిపారు. ఈ నెల 14న గిర్నిబావిలో జరిగిన మహిళా ఆబరణాల దొంగతనం కేసులో ఆరుగురిని పట్టుకున్నట్లు సిఐ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ కాశిబుగ్గకు చెందిన కేశబోయిన రంజిత్, ఎలియాజ్ డిబ్బు, తాటికాయల రంజిత్, ఏలియాజ్ బన్ని, మేకల నిఖిల్ వీరితో పాటుగా ముగ్గురు మైనర్ బాలురు జల్సాలకు అలవాటు పడి చోరిలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితులను గిర్నిబాయి వద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా నిందితులు పారిపోయే ప్రయత్నంలో పట్టుకొని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుల వద్ద నుండి వారు దొంగలించిన బంగారు ఆబరణాలు రికవరి చేశారు. చోరి కేసులో ప్రతిభ కనబరిచి కేసును చేదించిన దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్లు రంజిత్, శ్రీనివాస్, శేఖర్, రాకేష్, పూర్ణచందర్‌లను నర్సంపేట ఏసీపీ కిరాణ్‌కుమార్ అభినందించారు.

# కార్తీక వనభోజనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఆహ్వానం

నర్సంపేట, నవంబర్ 23, (ప్రభాతవార్త)



వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24న ఖిలా వరంగల్‌లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల ఆహ్వాన పత్రికను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్‌లు అందజేశారు.

# గీతాంజలి హైస్కూల్‌లో ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్

నర్సంపేట, నవంబర్ 23, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఫ్రూట్స్ డేను ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ ఫ్రూట్స్ వేషధారణలో వచ్చి ఆ ఫ్రూట్స్ యొక్క ప్రముఖ్యత మరియు అందులో లభించే విటమిన్ల గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే లాభాలు దానివల్ల లభించే విటమిన్ల వల్ల మన ఆరోగ్యం నిలకడగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ తప్పకుండా ప్రతిరోజు ఫ్రూట్స్ తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ రాధ, ఉపాధ్యాయులు శ్రీలత, చందన, యాస్మిన్, వీణ, పింకీ, శారద, ఉమా, వెన్నెల మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంప రాజేశ్వర్‌గౌడ్‌ను పరామర్శించిన పెద్ది

నర్సంపేట, నవంబర్ 23, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దేవోజు సదానందం, శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సర్వాపురం పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

నర్సంపేట, నవంబర్ 23, (ప్రభుతవార్త)

జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్ శనివారం పట్టణంలోని సర్వాపురం మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి విద్యార్థుల చేత పాఠాలు చదివించారు. విద్యార్థుల సామార్థ్యాన్ని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కొదూరి రజితకు దారి ఇవ్వకూడదని పాఠశాల పక్కన ఉన్నది ప్రభుత్వ భూమి అయినందున ఎట్టి పరిస్థితుల్లో ఆ భూమిని వదులుకోకూడదన్నారు. ఆయనతో పాటు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సృజన్‌తేజ, స్థానిక మండల విద్యాధికారి క్ర సారయ్యలు ఉన్నారు.

# చిత్తుపొత్తు ఆటగాళ్లు అరెస్టు

## -రూ.16వేల నగదు, 7 మోటర్ సైకిళ్లు స్వాధీనం

నర్సంపేట, నవంబర్ 23, (ప్రభాతవార్త)



పట్టణంలోని మార్కెట్ ఏరియాలో డబ్బులు పెట్టి చిత్తు పొత్తు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు చేసి నిందితులను పట్టుకున్నట్లు పట్టణ సీఐ రమణమూర్తి తెలిపారు. ఈ దాడిలో రూపాయలు 16వేల నగదు, 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని గార్ల శ్రీను, పంబి రమేష్, సంగెపు దేవేందర్, వలిశెట్టి ధర్మేంద్ర, కాసరబోయిన రవీందర్, గాదె చంద్రమౌళి, నూనె సతీష్, గడ్డం వెంకన్న, అడ్డగట్ల సురేందర్, ఎర్రబెల్లి రాజు, వేణు, జీవన్, రాకేష్, దొంగల సురేష్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలి

నెక్కొండ, నవంబర్ 23, (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు



పౌష్టిక ఆహారం అందించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్ అన్నారు. నెక్కొండ ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏవిధంగా అమలవుతున్నది అనే తీరుపై నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి, పెద్ద కోర్పోలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీలో తహసీల్దార్ పాఠశాలల్లో మౌళిక వసతుల పరిశీలించి పాఠశాలల చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటానికి గమనించి చుట్టు పరిసరాలలో శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల హెచ్ఎంను ఆదేశించడమైనది. ఆయన వెంట గిర్దావర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన జిల్లా అధికారి

నెక్కొండ, నవంబర్ 23, (ప్రభాతవార్త)



నెక్కొండ మండలంలో వ్యవసాయ అధికారి అనురాధ, స్పెషల్ ఆఫీసర్ ప్రభుత్వ పాఠశాలల తనిఖీ, క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు, కలుపు నివారణలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. నెక్కొండ మండలంలోని నెక్కొండ ముదిగొండ, సీతారంపురం గ్రామాలలో పంటలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కన్సల్‌టెంట్ సారంగం, మండల వ్యవసాయ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో సబ్ కలెక్టర్ పర్యటన

మల్హర్‌రావు, (ప్రభాతవార్త)



మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని మరియు వంటకు ఉపయోగించే పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీలో శుభ్రత పాటించాలని స్వచ్ఛమైన, నాణ్యమైన పదార్థాలను మాత్రమే వంటకు వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలోని ఎం ఆర్ సి భవనంలోని పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ రవికుమార్, మండల విద్యాధికారి లక్ష్మణ్ మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

మల్హర్‌రావు, (ప్రభాతవార్త)



మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశా అనుసారం శనివారం తనిఖీ నిర్వహించడం జరిగిందని మండల తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు వేడి భోజనం మాత్రమే అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా వంట పాత్రలను మరియు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్ లోని వంటకు ఉపయోగించే పదార్థాల యొక్క గడువు తేదీలను మరియు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా భోజనం మెనూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన మహాదేవపూర్ పోలీసులు

కాటారం(మహాదేవపూర్), నవంబర్ 23, (ప్రభాతవార్త)



మహాదేవపూర్ మండలం కుదురుపల్లి వద్ద ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానం వచ్చిన వాహనాలను, వాటికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫేక్ నెంబర్ ప్లేట్లతో ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

మల్హర్‌రావు, (ప్రభాతవార్త)



మండలంలోని పెద్ద తుండ్ల గ్రామపంచాయతి పరిధిలో ఇటీవల మృతి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ జక్కుల లక్ష్మయ్య తల్లి జక్కుల బక్కమ్మ మరియు బియ్యాన్ని మల్లయ్య, కొమ్ము రాజయ్య కుటుంబాలను బి ఆర్ ఎస్ మండల నాయకులు శనివారం పరామర్శించి మృతుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మనోధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, పెద్దతుండ్ల పార్టీ అధ్యక్షులు నారా రమేష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ గాదం సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు తొగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-కాటారం సబ్**

**కలెక్టర్ మయాంక్ సింగ్**

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా, ఎంజేపి, ట్రైబల్ గురుకులాలను ఆకస్మీకంగా తనిఖీ చేసి వంట సామాగ్రితో పాటు ఆహరాన్ని పరిశీలించారు. గురుకులాలలో గల స్టోర్ రూంలు, డైనింగ్ హల్, టాయిలెట్స్ గదులు, కిచెన్, ఆర్ఓ ప్లాంట్స్, ప్లే గ్రౌండ్‌లతో పాటు హస్టల్స్ పరిసర ప్రాంతాలను, రిజిష్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ..హస్టల్ విద్యార్థులకు నాణ్యమైన వేడి పదార్థాలను అందించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కాటారం తహశీల్దార్ ఆర్.నాగరాజు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-గిరిజన గురుకుల బాలుర పాఠశాల**

**తనిఖీ..:** కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళశాలను శనివారం కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామిలు తనిఖీ చేసి పరిశీలించారు. వంటశాల, కూరగాయలు, వంట సరుకుల నాణ్యత, విద్యార్థులు చేయు భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.లాలు, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షగీర్ ఖాన్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతినందించిన డిఎస్‌పి నాయకులు

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్‌పి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కోరాళ్ళ శ్యామ్ అధ్వర్యంలో తహసీల్దార్ ఆర్.నాగరాజుకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అనే డిమాండ్‌లను ప్రజలకు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేజి టు పిజి వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికి ఉచిత వైద్యం అందిస్తు ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రులను నిర్మించాలని అన్నారు. ప్రజలందరు ఉపాధి చేసుకోవడానికి అర్హతలనుబట్టి చేతినిండ గౌరవప్రదమైన పనిని కల్పించి ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని అన్నారు. అర్హులైన వారందరికి సాగునీటి సౌకర్యంతో పాటు ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలకు 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లను నిర్మించి ఇవ్వాలని వినతిపత్రం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, మండల నాయకులు పంగ మహేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంట దేవదాస్‌ను పరామర్శించిన మాజీ ఎంపీపీ, కాటారం మాజీ ఉప సర్పంచ్

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని గంటగూడెంకు చెందిన పత్రిక విలేకరి గంట దేవదాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతుండగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ విషయం తెలుసుకొని శనివారం ఉదయం వారి ఇంటికి వెల్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. దేవదాస్ యొక్క ఆరోగ్యం తొందరగా సాధారన స్థితికి రావాలని ఆకాంక్షించారు. కార్యాక్రమంలో పున్నం రమేష్,ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినికి అభినందన

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 7వ తరగతి విద్యనభ్యసిస్తున్న గాజుల మౌనిక అనే విద్యార్థిని తెలంగాణ స్టేట్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లిలో అండర్-12 అథ్లెటిక్స్‌లో కిడ్స్ జావలీన్‌త్రో ఈవెంట్‌లో ప్రథమ స్థానంలో రాణించినట్లు తెలిపారు. డిసెంబర్ 1న మంచిర్యాల జిల్లాలో జరుగబోయే రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని పిఇటి రాజేశ్వరి, ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## భాదిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామానికి చెందిన పున్నం సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా మంథని మాజీ ఎంఎల్‌ఏ సతీష్‌ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో అనారోగ్యంతో భాదపడుతున్న సుంకే నాగమణి తల్లిని, అతుకూరి వెంకట్‌ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అరిగెల దుర్గమ్మ, పొట్ట బాలయ్య కుమారుడు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారివెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, తోట జనార్ధన్, ఉపాధ్యక్షుడు మందల లక్ష్మారెడ్డి, పంతకాని సడువలి, కొండగోర్ల వెంకటస్వామి, గాలి సడువలి, గుండ్లపల్లి అశోక్, మానేం రాజబాపు, చందా శ్రీనివాస్, చకినాల ప్రశాంత్, కాటారపు రాజమౌళి, కొండపర్తి రవి, ఆత్కూరి బాలరాజు, మహేష్, తోట బాపు, చకినాల రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల్లో కేంబ్రిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

**-మండల లెవల్ మొదటి బహుమతిని సాధించిన విద్యార్థులు**

**-విద్యార్థులను అభినందించిన పాఠశాల నిర్వాహకులు,ఉపాధ్యాయ బృందం**

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని న్యూ కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాలు-2024లో కాటారం మండల లేవల్ ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

*మల్హార్ రావు, ప్రభాతవార్త*



మండలంలోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాలను జిల్లా విద్యాధికారి రాజేందర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే పదవ తరగతి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలను స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి మరియు పాఠశాల ఉపాధ్యాయనీలతో ప్రత్యేక రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో ఏ విధమైన ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్ మరియు సి అర్ పి సమ్మయ్య పాఠశాల స్టాఫ్ పాల్గొన్నారు.

## మహా గెలుపుపై బీజేపీ నాయకుల సంబరాలు

**కాటారంలో బాణసంచా పేల్చి**

**సంబరాలు జరుపుకున్న నాయకులు**

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రంలో ఈనెల 20 పోలింగ్ లో శనివారం కౌంటింగ్ కేంద్రంలో మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ అఖండ మెజార్టీ సాధించడంలో కాటారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరాఠీ సోదరులు వాటిని నమ్మక దేశం కోసం ధర్మం కోసం దేశ రక్షణ కోసం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించినందుకు మహారాష్ట్ర సోదరులకు తెలంగాణ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ప్రచారం చేసిండో అక్కడ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని అన్నారు. రేవంత్ రెడ్డి బోకరా హామీలు తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోవడం జరిగింది కానీ మా రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకే పట్ట గడ్డ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బండ మల్లారెడ్డి, ఫిలిం సెన్సార్ బోర్డు నెంబర్ దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్ రెడ్డి, పాగే రంజిత్, జిల్లెల శ్రీశైలం, గంట అంకయ్య నేత, మంత్రి సునీల్, మల్లారెడ్డి, బొడ్డు ఆశయ్య, బొంతల రవీందర్ ముదిరాజ్, జిల్లెల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేయూ వీసీని కలిసిన అకుడ్ బాధ్యులు లోగో ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 23 ప్రభాతవార్త :*

నూతనంగా ఆవిర్భవించిన అసోసియేషన్ ఆఫ్ కేయూ డాక్టరేట్స్ (అకుడ్) బాధ్యులు కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా.ఎస్.రంగారెడ్డి జనరల్ సెక్రటరి డా.చిలువేరు రాజ్‌కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. కేయూలో పరిశోధనను పటిష్టం చేయడం, ఒక జర్నల్ తీసుకరావడం, రావాల్సిన నిధులను రప్పించడానికి తమవంతుకృషి చేయడం పరిశోధనలో ఉత్తమ అధ్యాపకులతో సహా మల్టీ డిసిప్లినరీ జర్నల్‌ను తీసుకరావడం, సెమినార్లు, వర్క్‌షాపులను నిర్వహించడం, విద్యాసంబంధ విషయాలపై తమ అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కె.నరసింహారావు, డా.పుల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ అసోసియేషన్ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ అని ఇది పూర్తిగా కేయూలో పరిశోధనను అభివృద్ధి చేయుటకు పనిచేస్తుందన్నారు. అనంతరం ఉపకులపతి ప్రతాప్‌రెడినడ మాట్లాడుతూ అసోసియేషన్ ఆవిర్భవించడం అభినందనీయం




అని, యూనివర్శిటీలో నాణ్యమైన పరిశోధన జరగడానికి కృషిచేయాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ చేసే విద్య, పరిశోధన సంబంధమైన విషయాలకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం అసోసియేషన్ లోగో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాధ్యులు డా.టి.ఆశీర్వాదం, డా.బి.శ్రీకాంత్, డా.ఎం.లింగయ్య, డా.బి.ప్రసాద్, డా.షాడస్వామి, డా.సిహెచ్.నాగేశ్వరరావు, డా.సత్యనారాయణ, డా.బబిత, డా.మహేందర్, డా.సుధాకర్ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

### పెద్దకోడపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సారయ్య.

*శాయంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త*

:విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఉంటుందని పెద్ద కొడపాక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మాలోతు సారయ్య అన్నారు. శనివారం మండలంలోని గట్లకానిపర్తి, మాంధారిపేట ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని



అన్నారు .ముందస్తుగా సెలవు అనుమతి తీసుకోవాలని లేనట్లయితే క్రమశిక్షణ చర్యలు తప్పని హెచ్చరించారు. గైరహాజరైన ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీ వంశీ పాల్గొన్నారు.

# దళారుల పాలవుతున్న వరి ధాన్యం

### ఓట్ల కోసమే మాయమాటలు చెప్పిండ్రు.

*శాయంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త*

:శాయంపేట మండలంలోని గ్రామాల రైతులు, మహిళలు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఓట్ల కోసమే మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పథకం కూడా సరిగా అమలు కాలేదని ఊరు వాడ చర్చాగా మారింది. రుణమాఫీ, రైతుబంధు,మహిళలకు 2500,తులం బంగారం ,నిరుద్యోగ భృతి ఇలాంటివన్నీ అబద్ధపు హామీలే అంటున్నారు. అదేవిధంగా ఫోటోలకు ఫోజుల కొరకే తప్ప ఎక్కడ కూడా కొనుగోలు సెంటర్లు నడవట్లేదని అన్నారు. సెంటర్లను ప్రారంభించినప్పుడు పదుల సంఖ్యలో అధికారులు వచ్చారుతప్ప, ప్రారంభించిన అనంతరం ఒక్క అధికారి కూడా కొనుగోలు కేంద్రాల్లో కనబడటం లేదని వారు చెప్పుకొస్తున్నారు. 500 రూపాయల బోనస్ అనేది పచ్చి అబద్ధమని కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కనీసం గుర్తింపు బోర్డులైన



ఏర్పాటు చేయలేదని, అలాంటివాళ్లు మా ధాన్యం ఎలా కొంటారని ప్రశ్నిస్తున్నారు. మా ధాన్యం కొనుగోలు చేసే లోపు అవి వర్షానికి తడిసి నష్టపోతామని అందుకే తక్కువ పైసలకే దళాలకు అమ్ముకోక తప్పదని మహిళలు,రైతులు తెలిపారు. శాయంపేట మండలంలోని తహరాపూర్ ,పత్తిపాక, ప్రగతిసింగారం, గట్లకనిపర్తి ,కొప్పుల , వసంతాపూర్ ఇలా అన్ని గ్రామాల్లో దళారులకే దాన్యం అమ్ముతున్నట్లు తెలుపుతూ చెప్పుకొస్తున్నారు.

# నవంబర్ 29న ఆశా ల చలో ఢిల్లీ

### ఆశాలను కార్మికులుగా కనీస వేతనం

### 26 వేలు చెల్లించాలి

### ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కాసు మాధవి

*నవంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం :*

23.11.2024 న హన్మకొండ సుందరయ్య భవనంలో కె పద్మ అధ్యక్షతన ఆశా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కాసు మాధవి పాల్గొని మాట్లాడుతూ ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన ఒక వైపు ధరలు పెరుతుంటే మరో వైపు అత్తెసరు పారితోషికాలతో, అధిక పని భారంతో ఆశసలు సతమతమవుతున్నారు. తమను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలని, సామాజిక భద్రత మరియు నెలకు కనీసం 10వేల రూపాయలు పెన్షన్ గా చెల్లించాలని, అదనపు పనులకు అదనంగా పారితోషికం చెల్లించాలని, దేశంలో అందరు ఆశాలకు ఒకేవిధమైన పని పరిస్థితులు కల్పించాలని, నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలని తదితర డిమాండ్లతో ఈనెల 29న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాసు మాధవి మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నెలకు ఒక వెయ్యి (1000) రూపాయలు ఉన్న పారితోషికాన్ని 2000 రూపాయలకు పెంచి చెల్లిస్తుందిని, ఇప్పుడున్న ధరలకు ఇది ఎంతమాత్రం సరిపోదని, అన్ని రాష్ట్రాలలో ఇప్పుడు ఇస్తున్న పారితోషికాలు కూడా గతంలో నిర్ణయించినవే కాబట్టి అవి కూడా పెంచి ఇవ్వాలని, ఆశాలకు పనిభారం తగ్గించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం 29న జరిగే పార్లమెంటు మార్చ్ (చలో ఢిల్లీ) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ విబీలీ ను శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా గుర్తించి, బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలని, కనీస వేతనం, నిశీ, శినీ సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య రంగానికి 6




కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ సమస్యల పరిష్కారానికి 29న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ఆశా వర్కర్లందరికీ పిలుఽునిచ్చారు. ఈ సమావేశంలో మహేశ్వరి, లీల, శోభ, సి హెచ్ రాజేశ్వరి, కె కల్పన, సూర్యకళ, పుతిలి, యాకూబీ, శ్రీవాణి, కె సంధ్య, జి పద్మలు పాల్గొన్నారు.




# మాలల సింహ గర్జనను విజయవంతం చేద్దాం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 23 ప్రభాతవార్త :*



వర్గీకరణకు మాల జాతిపై జరుగుతున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా డిసెంబరు 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన మాలల సింహ గర్జన గోడపత్రికను కేయూ మొదటి గేట్ వద్ద ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, మైక్రో బయాలజీ అధ్యాపకులు డా.ముంజం శ్రీనివాస్, తెలుగు అధ్యాపకులుగా డా.కర్రె సదాశివ్, డా.నాగరాజు, డా.సోమలింగం, మాలసంఘం యూనివర్శిటీ ఫౌండర్ డా.సురాసి కృష్ణ హాజరై మాట్లాడారు. మాలల బలాన్ని ఐక్యతను చూపెట్టేలా డిసెంబరు 1న జరిగే సభకు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంసా అధ్యక్షులు గుండు సురేష్, మాజీ అధ్యక్షుడు డా.వెంకట్, మాజీ జడ్పీటీసీ డా.శ్రీరాం శ్యామ్, బీఆర్ఎస్వీ కేయూ ఇన్‌చార్జి జట్టి రాజేందర్, శ్రీశైలం, విష్ణువర్ధన్, సంపత్, అనిల్, ప్రణయ్, సురేష్, భరత్, వెంకటేశ్, ధర్మేందర్ పాల్గొన్నారు.

# కేయూ ఇంటర్ యూనివర్శిటీ జోడో మహిళల జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 23 ప్రభాతవార్త :*



కేయూ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ జోడో మహిళల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. భూపాల్‌లోని ఎల్ఎన్‌సీటీ యూనివర్శిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# బీజేపీ విజయంపట్ల సంబరాలు

*జనగామ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త :*

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించడంపట్ల బీజేపీ జనగామ పట్టణ శాఖ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో శనివారం చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికల్లో కూడా బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, నాయకులు దేవరాజు ఎల్లయ్య, అశోక్, చంద్రయ్య, కార్తిక్, క్రాంతి, ముక్కస్వామి, భాస్కర్, సముద్రాల సందీప్, చందు పాల్గొన్నారు.



# ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్ఐ భూక్య కస్నానాయక్

*పర్వతగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త*

ప్రత్యేక ఓటరు నమోదు కార్య్ర కమాన్ని శనివారం ఆర్ఐ భూక్య కస్నాన ాయక్ పరిశీలిం చారు. మండలంలోని చింతనెక్కొండ, ఏనుగ ల్లు గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి బిఎల్‌ఓలతో మాట్లాడి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓలు రవి, తిరుపతి, అశోక్, రమాదేవి, యాకస్వామి, రేణుక, రమేష్, కిట్టు, శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థలు మారుమూల గ్రామాలకు తరలి రావాలి

అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలి

పేద ప్రజలకు జీవన ఆధారం కల్పించడమే ప్రధాన లక్ష్యం

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.





**గోవిందరావుపేట ప్రభాతవార్త** స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు తరలివచ్చి గ్రామీణ అభివృద్ధిలో తోడ్పడాలని, అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ ల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లోని లక్నవరం లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి నిర్మాణ్ సంస్థ నేతృత్వం లో జిల్లా కు విచ్చేసిన 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల బృందం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అంతరాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలని, పేద ప్రజలకు జీవన ఆధారం కల్పించడమే ప్రధాన లక్ష్యమని, స్వచ్ఛంద సంస్థలు గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు కేవలం నగరాల చుట్టూ ఉన్న ప్రాంతాల అభివృద్ధి వైపే మొగ్గు చూపుతున్నారని, నిజానికి స్వచ్ఛంద సంస్థల అవసరం ములుగు జిల్లా లాంటి మారుమూల ప్రాంతాలకు ఎంతో అవసరం ఉందని, ఈ సందర్భంగానే ములుగు ప్రాంత అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు రావడం ద్వారా ఒక విభిన్నమైన వాతావరణం ఏర్పడుతుందని, దీని ద్వారా గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంతాలపై దృష్టి పెట్టడం వల్ల వెనుకబడిన ప్రాంతాలు ఏ విధంగా అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలో స్థానిక యువతకు ఎలాంటి నైపుణ్య శిక్షణ అందించాలో మహిళలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలో అనే పలు చర్చించే అవకాశం ఉంటుందని అన్నారు. ఒకొక్క సంస్థ ఒక గ్రామానికి దత్తత తీసుకొని సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని మంత్రి కోరారు. ములుగు ప్రాంతానికి వచ్చిన స్వచ్ఛంద సంస్థలకు జిల్లా యంత్రాంగం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ఎంతో అవసరం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి సీతక్క చొరవతో మల్టీ నేషనల్ కంపెనీలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముందుకు వచ్చాయని , స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో స్వచ్ఛంద సంస్థలకు అర్థమయ్యే రీతిలో వివరించడం ద్వారా వాటి ఆచరణ అమలు కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు పరిశీలించిన, గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. నిర్మాన్ సంస్థ సి ఈ ఓ మయూర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి ప్రత్యేక శ్రద్ధతో అనేక స్వచ్ఛంద సంస్థలను గ్రామీణ ప్రాంతాలకు తరలిరావాలని వారి సేవలు గిరిజన ప్రాంతాలకు ఎంతో అవసరం ఉందని గుర్తించి మాలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆహ్వానం అందించారని తెలిపారు. దీనిలో భాగంగానే అనేక స్వచ్ఛంద సంస్థలు రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్బీనగర్, మాన్య తండా రాంనగర్ హబిటేషన్లలో పరిశీలించి , ఒక అధ్యయనం చేసి ఇక్కడ స్థానిక యువతకు మహిళలకు ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా పాఠశాలలలో మౌలిక సదుపాయాలు స్థానిక యువతకు నైపుణ్యం శిక్షణ తరగతులు అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు గోవిందరావు పేట మండలం లోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, పరిదిలోని ఎల్ బి నగర్, మాన్య తండా లలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో కలసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామము లో కల్పించవలసిన అవసరాలు, ప్రజలకు కావలసిన సౌకర్యాలను గ్రామస్తులు అర్జీల ద్వారా తెలిపారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు గ్రామములలోనీ వీధులను సందర్శించారు. ఈ కార్యక్రమములో నిర్మాన్ సంస్థ, ఇతర కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

.ధాన్యం కొనుగోళ్ల పేరుతో కటింగులు ఆపాలి



**గోవిందరావుపేట ప్రభాతవార్త ,నవంబర్ 23** రైతుల ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోళ్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రైతు సంఘం గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ శాతం 17 ఉన్నా తీసుకోవాలని కానీ మిల్లర్లు 13,14 రావాలని రైతులని దగా చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రైతులకు సరైన దిగుబడి రాక పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. క్వింటాకు 4 నుంచి 5 కిలోలు కటింగ్ చేస్తున్నారని అన్నారు. ఎకరాకు రెండు నుంచి మూడు వేల వరకు రైతులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సీజన్లో పెట్టుబడులు పెరిగి దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే తేమశాతం పేరుతో కటింగ్లు చేయడం సబబు కాదని అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయాలని బోనస్ చెల్లించి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి నాగరాజు ,కాప కోటేశ్వరరావు, అంబాల మురళి ,వంక నాగేష్, పగిళ్ల లింగారెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, మంచాల కవిత, కొటె కృష్ణారావు , అంజద్, గోపిశెట్టి ఐలయ్య, మహేందర్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన విజయ భాస్కర్ రెడ్డి

**మంగపేట నవంబర్23, ప్రభాతవార్త,** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి మరియు పూల బొకే మంత్రి పొంగులేటికి విజయభాస్కర్ రెడ్డి బహుకరించారు. ప్రజాపాలనలో ఏడాది పాటు విజయవంతంగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని విజయ భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరు పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు మైత్రి వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.



# ములుగు వార్త

## రామప్ప దేవాలయం ను సందర్శించిన గయానా జర్నలిస్టులు

*ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :*



హైదరాబాద్ లోని మానవ అభివృద్ధి వనరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతున్నా గయానా దేశానికి చెందిన 15 మంది జర్నలిస్టులు శిక్షణ లో బాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు, అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు, వారి వెంట ఎంఎసిహెచ్ ఆర్ డి అధికారులు వసంత లక్ష్మి, రవి, ఎస్సై జక్కుల సతీష్, ఆర్ ఐ రమేష్, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ పోలవరపు సీతారామయ్య శత వసంతోత్సవ ఘనంగా వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ డాక్టర్ గాంధీ, తండ్రి అయినావైద్య విద్వాన్ శ్రీమాన్ డాక్టర్ పోలవరపు సీతారామయ్య శత వసంతోత్సవ వేడుకలను సోదరీసోదరీమణుల, మనమలు మనవరాన్లు ఆధ్వర్యంలో బంధుమిత్రుల సమక్షంలో కుటుంబసభ్యులు, స్నేహితులు సమక్షంలో సీతారామయ్య తన (100) సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలను అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో డాక్టర్ గాంధీ ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ హోమ కార్యక్రమాన్నినిర్వహించారు. డాక్టర్ సీతారామయ్యను బంధుమిత్రులు సన్నిహితులు పూలమాలలతో ఘనంగా సత్కరించి, సీతారామయ్య గారి కుమారుడైన డాక్టర్ గాంధీ, నిర్మలమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. మండలంలో నిరుపేదలకు సీతారామయ్య వైద్య వృత్తిలో ఎంతో సాయం చేశారు. అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గాంధీ సోదరుడు శ్రీనివాసరావు, ఝాన్సీ దంపతులు, అక్క చెల్లెలు, బావలు, అల్లుళ్ళు, కూతుళ్లు, మనమలు, మనవరాలు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సీతారామయ్య అన్నారు. అలాగే, హ్యాపీగా జీవించడం ఒక్కటే తనకు తెలుసునని ఆయన స్పష్టంచేశారు.

## మక్ పోలింగ్ పై అవగాహన

**మంగపేట నవంబర్23, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కోమటిపల్లి జడ్ పీహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులు చేత మాక్ పోలింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల విద్యాశాఖ అధికారిని పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు ఎలక్షన్లు ఏ విధంగా జరుగుతాయి. ఎలా జరుగుతాయి కలిగి ఉండాలని ఏ విధంగా ఓటు హక్కును వినియోగించు కోవాలి అనే విషయాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బ్రహ్మాచారి మరియు ఉపాధ్యాయులు బిక్కులాల్ వేణు చెంచయ్య తదితరులు పాల్గొనడం జరిగినది

# జీసిసి ఇప్పపూవు గోదాముల్లో ఇంకెన్నాళ్లు...?

లక్షల ఆధాయం పోగొట్టినట్లుగా వ్యవహారం
సేకరించిన ఇప్పపువ్వుపై అధికారుల పట్టింపేది
ఏటూర్‌నాగారం, నర్సంపేట,గోదాములలో, కాటాపురం డిపోలో నిల్వ
ప్రభుత్వ లక్ష్యాన్ని పై అధికారులు నీరుగార్చుతున్న వైనం
కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వ్యవహారంపై విచారణ చేపడితే
ఇంకెన్నో వెలుగులోకి





**తాడ్వాయి,నవంబర్ 23, ప్రభాతవార్త:** గిరిజనుల నుండి సేకరించిన ఇప్ప పువ్వును గోదాముల్లో నిల్వ ఉంచారు. ఏడాది కాలంగా సేకరించిన ఇప్ప పువ్వు నిల్వ ఉంచడం, గాలి ఆడక బస్తాలలో ఉన్న ఇప్ప పువ్వు బూజుపట్టి వాసన వస్తుంది. ఏటూర్‌నాగారం గోదాంలో రూ. 80 లక్షల విలువచేసే ఇప్ప పువ్వ నిల్వ ఉంది. అదే విధంగా నర్సంపేట సబ్ డివిజన్ గోదాంలో రూ. 51 విలువగల ఇప్పపువ్వు నిల్వ ఉంది. కాటాపురం డిపోలో 80 క్వింటాల ఇప్ప పువ్వు నిల్వ ఉంది. డిపో భవనం పై కప్పు పగిలి వర్షం నీరు కురుస్తుంది . ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా గాలికి వదిలేశారు. అదే విధంగా ఇప్ప పువ్వు బస్తాలకు గాలి ఆడక పోవడంతో బూజు పట్టి పాడైపోతుంది. సేకరించిన ఇప్ప పువ్వును ట్రాన్స్‌పోర్టు చేయలేదు. మార్కెట్ గిడ్డంగులకు పంపిస్తే విక్రయం జరిగేది. కానీ రెండు డివిజన్‌లలో తీసుకున్న ఇప్ప పువ్వుపై జీసిసి పై అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో గోదాంలోనే ముక్కి పోయి బూజు పట్టి దుర్వాసన వస్తుందని విమర్శలు వస్తున్నాయి.

**ఇప్పపువ్వు గోదాంలలోనే ముక్కిపోవాల్సిందేనా ....?**

లక్షలాది రూపాయలతో సేల్స్‌మెన్‌లు గ్రామాలవారిగా సేకరించిన ఇప్ప పువ్వు గోదాంలలో ముక్కిపోవాల్సిందేనా అని పలు గ్రామాల గిరిజనులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. వేసవికాలంలో మండల పరిధిలోని 8 గ్రామాలలో గిరిజనుల నుండి సేకరించిను ఇప్పపువ్వును డిపోలో నిల్వ ఉంచారు. ఆరు నెలల కాలంగా డిపోలోనే మగ్గుతుంది. గాలి ఆడక వర్షం నీరు కురిసి ముక్కి ముక్కి పోతుంది. దీనికి మోక్షం కలగడం లేదని అంటున్నారు. ఎక్కడ తీసుకున్న ఇప్ప పువ్వు అక్కడనే నిల్వ ఉంది. దీన్ని బయటకు తీసే నాధులే కరవయ్యారని అంటున్నారు.

**పై అధికారుల నిర్లక్షమే కారణం ....**

గిరిజనులు కాయాకష్టం చేసి సేకరించిన ఇప్ప పువ్వును డిపోల ద్వారా సేకరించి గోదాంలలో నిల్వ ఉంచారు. మార్కెట్‌లోకి తీసుకెళ్లాల్సిన ఇప్ప పువ్వును పై అధికారుల నిర్లక్ష్యం కారణంగా గోదాంలలోనే ఉంటుంది. కోట్ల రూపాయలు విలువ చేసే ఇప్ప పువ్వు ఔషదాల కోసం ఇప్పపువ్వును వినియోస్తారు. అలాంటి ఇప్ప పువ్వును విక్రయిస్తే ప్రభుత్వానికి బాగానే ఆధాయం వస్తుంది. పై అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ ఆధాయానికి గండి పడింది. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ దృష్టి పెట్టి విచారణ చేపడితే, ఏటూర్‌నాగారం, నర్సంపేట గోదాంలను తనిఖీ చేస్తే దాచిన ఇప్పపువ్వు బయట పడే అవకాశాలున్నాయని అంటున్నారు. కంచె చేను మేసిన చందంగా జీసీసి ఉన్నతాధికారులే తీసుకున్న సరుకును అమ్మకుండా నిర్లక్ష్యంగా వ్యహరించడం ఏమాత్రం బాగలేదని అంటన్నారు

# కొండపర్తిని సందర్శించిన మంత్రి సీతక్క

పేదల కోసమే పని చేస్తూ అహర్నిశలు కృషి
మేడారం మాజీ ట్రస్టు ఉత్సవ కమిటీ ఆధ్యక్షుడి గృహ ప్రవేశం
హాజరైన పలు మండలాలకు కాంగ్రెస్ నాయకులు
హాజరైన ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్



**తాడ్వాయి,నవంబర్ 23, ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాల్లోని పేదల కోసమే పని చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారు. మండలంలోని మేడారం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ లచ్చు పటేల్ స్వగ్రామమైన ఇదే మండలంలోని కొండపర్తిలో నూతన గృహం నిర్మించారు. ఈ గృహ ప్రవేశ వేడుకకు మంత్రి సీతక్క, ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ హాజరైనారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లచ్చు పటేల్ ఇద్దరు కూతుర్ల కర్ణవేథన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి మంత్రి సీతక్కతో పాటు జిల్లాలోని పలు మంలాలకు చెందిన సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్‌నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పేదల కోసమే అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. పేదల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కార దిశగా ప్రతి మండలంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ ఏడాది చాలా గ్రామాలలో పర్యటించామన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మృధిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజాఫర్ హుస్సేన్, ఏటూర్‌నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, కన్నాయిగూడెం మాజీ జెడ్పిటిసి గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అ ధ్యక్షులు భైరెడ్డి భగవాన్ రెడ్డి, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇరప సునీల్ దొర, ములుగు జిల్లా మహిళ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, యాదగిరి గుట్ట రెడ్డి సంఘం అధ్యక్షులు రాంరెడ్డి, వెంకటాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, జిల్లా నాయకులు, మండల నాయకులు గంటా సాయి రెడ్డి, దాసరి శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

*మంగపేట నవంబర్23, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భవిష్యత్ తరానికి దిక్సూచి, యావత్ ప్రపంచ మేధావి, రాజకీయవేత్త, సామాజికవేత్త, ఆర్థికవేత్త, భారతరత్న, బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్కరి వారు కాదు అందరివాడు. సజీవ మరియు నిర్జీవ అనే భేదం లేకుండా ప్రతి దాని హక్కుల ప్రధాత కావున ఇంతటి మేధావి బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విగ్రహ ఆవిష్కరణ ప్రారంభకులుగా డాక్టర్, మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా శ్రీ పొదెం వీరయ్య రాష్ట్ర అటవీ ఉత్పత్తుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే భద్రాచలం , ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. కావున ఇట్టి ఆవిష్కరణ కార్యక్రమానికి మంగపేట మండలంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వచించుటకు అంబేద్కర్ యువజన సంఘం ఎంతగానో కష్టించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,జిల్లా యువజన సంఘం నాయకులు,మండల యువజన సంఘం నాయకులు,అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఎక్కువ మొత్తంలో జన సమీకరణ పోగు అయి ఇట్టి కార్యక్రమాన్ని,అన్ని కులాసంఘాల నాయకులు,బడుగు,బలహీన వర్గాల మరియు సబండ వర్గాల ప్రజలు,అంబేద్కర్ అభ్యుదయవాదులు,ప్రజాసంఘాల నాయకులు, కర్షక, కార్మిక సంఘాల నాయకులు, అన్ని యువజన సంఘాల నాయకులు, ప్రజలు ప్రతి ఒక్కరూ విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని, అదేవిధంగా మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రచారం నిమిత్తం అన్ని ప్రజాసంఘాల నాయకులను కలుపుకొని పోయి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అత్యధిక సంఖ్యలో జన సమీకరణ అయి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయగలరని మంగపేట మండల కమిటీ అంబేద్కర్ యువజన సంఘం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది






# మండలంలో ప్రజాపాలన కళాయాత్ర

ప్రభుత్వ పథకాలపై ఆటపాటలతో అవగాహన కల్పిస్తున్న
సారధి కళాకారులు



**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 23(ప్రభాతవార్త).** జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి గోల్కొండ బుచ్చన్న బృందం చేత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం మలుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం, చిన్నబోయినపల్లి, రామన్నగూడెం గ్రామంల్లో ప్రభుత్వ పథకాలపై ప్రజాపాలన కళాజాత నిర్వహించారు. సంవత్సర కాలంలో ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు. రాష్ట్రంలో ప్రజా ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, కళా యాత్రలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు మరియు కళాబృంద నాయకులు గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, రామంచ సురేష్, రేలా కుమార్, ఉంద్రాతి భాస్కర్, కామెర దీపక్, మొగిలిచర్ల రాము, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల దశ్చర్యను ఖండిస్తూ గిరిజనుల భారీ ర్యాలీ

*ఏటూర్‌నాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:*



ములుగు జిల్లా, వాజేడు మండలం పరిధిలోని పెనుగోలు గ్రామంలో ఇద్దరు గిరిజనులు మావోయిస్టులు దారుణంగా హత్య చేసిన ఘటనను ఖండిస్తూ మండల కేంద్రంలో శనివారం గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 1500 మంది గిరిజనులు పాల్గొని ప్లకార్డులతో మావోయిస్టులు డౌన్ .. డౌన్ అంటూ జంక్షన్ నుండి బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వాజేడు మండలం, పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రమష్, ఆయన సోదరుడు అర్జున్‌లను ఇన్‌ఫార్మర్ నెపంతో పెనుగోలులో దారుణంగా హత్యచేశారని, మావో యిస్టులు తమ ఉనికిని చాటుకోవడం కోసం అమాయక గిరిజనులను చంపేస్తున్నారని అవావాసీ గిరిజనులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై ప్రజా సంఘాలు స్పందించాలని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అమాయక గిరిజనులు బలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ నిధుల చెక్కుల పంపిణీ

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా ,మండల ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో సీఎం. రిలీఫ్ నిధుల చెక్కుల పంపిణీ చేశారు.,బయిరాబోయిన రాజక్క13000, గడ్డం నాగమల్లయ్య 60000.. గల చెక్కులను లబ్ధిదారులకు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమం మండల కాంగ్రేస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం నాగేష్, మండల ఎస్సి సెల్ ,ములుగు జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మానేటింగ్ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్ విళీగి। మండల అధ్యక్షులు దుర్గం భైరు చింతగూడెం మాజీ ఉప సర్పంచ్, జంగా కృష్ణ,చింతగూడెం గ్రామ అధ్యక్షులు వంగరి సుమన్ యూత్ అధ్యక్షులు నవీన్, గ్రామ సీనియర్ నాయకులు నర్సింహులు, రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు...

# వివాదాలు లేనప్పుడు ప్రశాంత, అభివృద్ధి ఉంటుంది..

### జాతీయ లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలి..

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు




ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

డిసెంబర్ 14వ తేదిన జరగబోయే జాతీయలోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకొని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదులతో లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ..ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్రారావు, అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ప్రియాంక, స్పెషల్ పి.పి.విష్ణువర్ధన్ రావు, అడిషినల్ పి.పి. ఎండి రఫీక్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కొత్తపల్లి చిరంజీవి, పారనంది సురేందర్, రావుల రమేష్, మడిపెల్లి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుంటుంబాలకు అండగా ఉంటాం

### హంతకులను కఠినంగా ఇస్తామన్న జిల్లా ఎస్పి శబారీష్

### మావోయిస్టుల చేతిలో మృతి చెందిన ఉయిక రమేష్, ఉయిక.అర్జున్ ల కుటుంబాలను పరామర్శ..

### ప్రభుత్వ ఉద్యోగం ఎక్స్ గ్రేషియా త్వరితగతిన అందేలా చేస్తానని హామీ..

### పిల్లల చదువు కోసం తన వంతు ఆర్థిక సహాయం. చేస్తానని మాట ఇచ్చిన ఎస్పీ

వాజేడు, ప్రభాతవార్త :

ఇన్ఫార్మర్ నేపంతో ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఉయిక.రమేష్, ఉయిక.అర్జున్ ను మావోయిస్టులు గురువారం రాత్రి హతమార్చిన ఘటన పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ మృతుల కుటుంబాలను శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్య జరగడం చాలా బాధాకరమని, మీ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మృతుల కుటుంబ వివరాలు తెలుసుకొని పిల్లలు ఏ ఏ చదువులు చదువుతున్నారని ఆరా తీశారు. ప్రభుత్వ ఉద్యోగం,ఎక్స్ గ్రేషియా త్వరితగతిన అందేలా చేస్తానని వారికి హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎవరైతే ఉయిక.రమేష్, ఉయిక.అర్జున్ హత్యకు కారకులు అయ్యారో వారిని వదిలిపెట్టేది లేదని, వారిని శిక్షించి ఉయిక.రమేష్, ఉయిక.అర్జున్ ఆత్మకు శాంతి చేకూరేలా మా ప్రయత్నం ఉంటుందని ఆయన అన్నారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన వ్యక్తులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని సమగ్ర విచారణ జరిపి హంతకులను అతి త్వరలోనే కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. మృతుల కుటుంబాల పిల్లలను దగ్గరికి తీసుకొని, వారిని ఓదార్చి మీ ఆలోచన అంతా చదువు పైనే పెట్టండని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా, అన్ని విధాలుగా ఆదుకుంటామని మనో ధైర్యాన్ని కల్పించారు.మీకు ఏదైనా సహాయం కావాలంటే నిర్భయంగా స్థానికంగా ఉన్నటువంటి ఎస్ఐ ని కలిసి మీ ఇబ్బందులను చెప్పినట్లయితే మా పోలీస్ శాఖ నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.మృతుల కుటుంబాలను ఓదార్చిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ప్రస్తుత ఖర్చుల నిమిత్తం ఇరు కుటుంబాలకు కొంత నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలోవెంకటాపురం సిఐ బండార్ కుమార్, వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# సర్వే డేటా ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సామాజిక,ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే డేటా ఆన్‌లైన్ చేయు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసి కార్యాలయం నుండి ఆన్‌లైన్ ప్రక్రియ నిర్వహణపై రెవెన్యూ, పంచాయతీ రాజ్ ప్రణాళిక, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియను విజవయంతంగా పూర్తి చేయడం పట్ల సిబ్బందిని, సహకరించిన ప్రజలను అభినందించారు. అదే స్ఫూర్తితో డేటా నమోదును ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని, ఏ చిన్న పొరపాటుకు తావు ఉండకూడదని కలెక్టర్ సూచించారు. తహాశీల్దార్లు, ఎంపిడివోలు, ప్రణాళిక శాఖ సమన్వయంతో డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. సర్వే డేటా నమోదు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని, ఇందుకోసం 619 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. అవసరమైన కంప్యూటర్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. డేటా నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, ఏదేని సమస్య వస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే డేటా భవిష్యత్తులో జిల్లా అభివృద్ధి కోసం కీలకమవుతుందని, అందువల్ల చాలా జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. సమాచారం పూర్తిగా అత్యంత గోప్యతంగా ఉంచాలని, నమోదు కేంద్రాల్లోకి ఇతరులను అనుమతించొద్దని సూచించారు. ఆన్‌లైన్ చేసిన ఫారాలను ట్రంక్ బాక్స్‌ల్లో భద్రపరచాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, సిపిఓ బాబురావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహాసీల్దార్లు, ఎంపిడిఓలు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బడులు-వసతిగృహాలను అధికారులు పర్యవేక్షించాలి

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో మెనూ ప్రకారం ప్రతీరోజూ బడులు, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే విధంగా జిల్లా, మండలస్థాయి అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాకేంద్రంలోని హన్మకొండ రోడ్డులో ఉన్న తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీచేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు మండల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా రఘునాథపల్లి మండలంలోని ఎస్సీ వసతిగృహాన్ని, నర్మెట మండలంలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలను, స్టేషన్‌ఘన్‌పూరన నియోజకవర్గంలోని బీసీ బాలికల వసతిగృహాన్ని, పాలకుర్తి నియోజకవర్గంలోని ఎస్సీ బాలల వసతి గృహాన్ని, లింగాలఘణపురం మండలంలోని మోడల్ పాఠశాలను, తరిగొప్పుల మండలంలోని కేజీబీవీ పాఠశాలను, జిల్లాలోని అన్నిరకాల హాస్టళ్లను సంబంధిత జిల్లా, మండలస్థాయి అధికారులు సందర్శించి పర్యవేక్షించారు. ఈనేపథ్యంలో పాఠశాలల్లోని వంటగదిని పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంటపాత్రలను వేడినీటిలో శుభ్ర పరచాలన్నారు. అలాగే వంట సరుకులను నిల్వచేసే గదిని తనిఖీ చేసి పప్పులను వంటనూనె, బియ్యం, కూరగాయలు, ఆకు కూరలు తదితరాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పుచ్చులు, పురుగులు లేని కూరగాయలు, ఆకుకూరలు వండాలని, ఎక్కువ కాలం వరకు నిల్వచేసిన పప్పులను గుడ్లను ఎట్టి పరిస్థితుల్లో ఉయోగించరాదని, గడువు తీరిపోయిన పాలను, తదితర వాటిని సరిచూసుకుని తిరిగి పంపించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రయోగశాలలను, తరగతి గదులను తనిఖీచేసి నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, సరుకుల నిల్వ రిజిస్టర్, వార్డెన్స్ హాజరు తదితరాలను తనిఖీ చేసి ఈ రిజిస్టర్లలో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పర్యవేక్షించారు.





# నిషేధిత గుట్కా పట్టివేత



ఐనవోలు,ప్రభాతవార్త:

నిషేధిత గుట్కా,పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివారం తెలిపారు .మండల కేంద్రంతో పాటు పున్నేలు,ఒంటిమామిడిపల్లి గ్రామాల్లోని కిరాణా షాపుల్లో తనిఖీలు చేపట్టగా సుమారు రూ .10వేల విలువ గల నిషేధిత గు ట్కా,పొగాకు ప్యాకెట్లు లభ్యమైన ట్లు ఎస్సై పేర్కొన్నారు.కిరాణా షాపుల యజమానులు మడి శెట్టి సోమేశ్వరరావు,బొల్లపల్లి రమేష్,పులి మంజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.

# అనగాష్టమి వ్రత ఆచరణతో అష్ట లక్ష్మిల అనుగ్రహం

### దత్త క్షేత్రంలో వైభవంగా వ్రతాలు..

### మహా అన్నదానం

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** అష్ట సిద్దుల తో కూడిన దత్తాత్రేయ మూర్తి యోగ శక్తి మాత అనగా మహాలక్ష్మి వ్రతం అనగాష్టమి ఆచరించుకుంటే అష్టలక్ష్మి ల అనుగ్రహం గురు అశీసులు కలుగుతాయని దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం కార్తీకమాసం అష్టమి ని పురస్కరించుకొని నగరం లోని ములుగు రోడ్డు ప్రాంతంలో గల ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ గణపతి సచ్చిధానంద వరద దత్త క్షేత్రం లో సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతాలు ఆచరించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు. యుగంధర్ శ్రీనివాస్.. అర్చకులు రాపాక గోపి కృష్ణ శర్మ భక్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావీ డా. బి. అర్. అంబేద్కర్ అశాయానికి కృషి చేస్తా..

దామేరలో విగ్రహ్నా ఏర్పటుకు శ్రద్ధ వహిస్తా....

సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గుర్రపు.శ్రీనివాస్..

శాలువాతో సన్మాన్నిచి నియమపత్రాన్ని అందించిన రాష్ట్ర.జిల్లా.నియోజకవర్గ నాయకులు..



ప్రభాతవార్త, ఎల్కతుర్తి :
మండలములోని దామేర గ్రామములో శనివారం రోజున ప్రపంచ మేధావీ రాజ్యాంగ నిర్మాత డా:బి అర్ అంబేద్కర్ సంఘం నూతన కమిటి వెయ్యగా అధ్యక్షులుగా గుర్రపు శ్రీనీవాసును సంఘా సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్ను కోగా ఈ కమిటికి హాజరైన రాష్ట్ర అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు మేకల చేరాలుతో పాటు రాష్ట్ర వికలాంగుల అధ్యక్షులు వెంకన్న మాదిగ . ఉమ్మడిజిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఆర్యన్ రాజ్ మొదలగు వారు శ్రీనివాస్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు నియమకపత్రాన్ని అందించి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సంధర్భంగా గుర్రపు( గంప) శ్రీనివాస్.ఉపాధ్యక్షులు కాడారి. జైపాల్ .పి రమేష్ ప్రధాన కార్యదర్శిగా సాతురి.కుమార స్వామి దామెర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా గుర్రపు. శ్రీనివాస్ (గంప) ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కడారి జైపాల్, పోడేటి రమేష్, ప్రధాన కార్యదర్శి సాత్తరి కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీగా కడారి రాజు, గొర్రె ప్రవీణ్, అల్లేపు ప్రశాంత్, గబ్బేటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షునిగా అంబిరు. శ్రీనివాస్ ముఖ్య సలహాదారులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మంద రవీందర్ గౌడ్ కార్యవర్గ సభ్యులు అల్లెపు రాజు కడారి రమేష్ ఆల్లేపు రవీందర్ కడారి మహేందర్ గొర్రె తిరుపతి బాబురావు గౌరి సతీష్ కొమరాజుల చలం సాతూరి సదానందం గొర్రె నితీష్ ఒద్దుల మొగిలి గొర్రె రవీందర్ మాట్లాడుతూ దామేరలో అంబేద్కర్ సంఘం నూతనంగా ఎన్నికైన నన్ను గ్రామ పెద్దలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల వర్గాల వారు ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు వారికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నడుచుకుంటూ ప్రతి చిన్న విషయాన్ని తెలియపరుస్తూ అంబేద్కర్ ఆశయం కోసం కృషి చేస్తనాని అన్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొర్రె మహేందర్ తోపాటు వివిధ సంఘ నాయకులు టిఆర్ఎస్ సిపిఐ పార్టీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# ఉదయం ll దాటినా తెరవని పల్లె దావఖాన




నడికూడ,ప్రభాతవార్త :
గ్రామాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ఏర్పాటు చేసిన పల్లె దావఖానలో వైద్య సిబ్బంది సమయపాలనా పాటించకపోవడం పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉదయం 11 దాటిన పల్లె దావఖాన తెరవకుండా తాళం వేసి ఉండడం సిబ్బంది ఎపుడు వస్తారో ఎపుడు వెళ్తారో తెలియదంటూ మండలంలోని చర్లపల్లి గ్రామంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు.దావఖాన పరిసరాలు కూడా గడ్డి పెరిగి అపరిశుభ్రంగా కనపడుతున్నాయి.ఉన్నత వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వైద్య సిబ్బంది గ్రామాల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో వినబడుతున్నాయి.ఉన్నతాధికారులు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయండి

వరంగల్ కూరగాయల మార్కెట్లో విస్తృత ప్రచారం చేసిన కార్మిక రైతు సంఘాల నాయకులు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :
కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు జయప్రదం చేయాలని కోరుతూ రైతు కార్మిక సంఘాల నాయకులు వరంగల్ కూరగాయల మార్కెట్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మార్కెట్లోని కార్మికులకు కూరగాయల కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలకు వారు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా వీరగోని శంకరయ్య గోనె కుమారస్వామి సోమిడి శ్రీనివాస్ ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ గంగుల దయాకర్ రైతులందరికీ పూర్తిగా పంటరుణ మాఫీ చేయాలని ,రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలను రద్దు చేయాలని ,నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, నెలకు కనీస వేతనం 26,000గా ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల , ప్రైవేటీకరణ ఆపాలని భూసేకరణ చట్టం 2013 ను అమలు చేయాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం సాగర్ సుధమల్ల భాస్కర్, ఎంఏ పాషా ఓదెల రాజయ్య పాల్గొన్నారు.



# ఎంసిఆర్‌సి ని సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి



భీమదేవరపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త:
ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సందర్శించారు. శనివారం రోజున హనుమకొండ జిల్లా సహకార సంఘం అధికారి ఎమ్. నీరజ ఆధ్వర్యంలో భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఎం సి ఆర్ సి ని సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి తో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల ను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛమిచ్చి ఆహ్వానించిన అనంతరం ఈ ప్రాంత రైతులు ఎం సి ఆర్ సి లోపొందే ప్రవేశ సభ్యత్వం సంఘం ద్వారా రైతులు పొందే వ్యవసాయ సేవలు పొందే అప్పులు తీర్చే విధానం తోపాటు మార్కెటింగ్ లు ఎం సి ఆర్ సి కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉక్కల్ సొసైటీ అధ్యక్షులు బొమ్మెర రమేష్ కాపుల కాన్పర్తి సొసైటీ అధ్యక్షులు దొమ్మటి సంపత్ సంగెంఅధ్యక్షులు వేల్పుల కుమారస్వామి భీమదేవరపల్లి మండల సహకార నోడల్ అధికారి రవీందర్ సంఘం జనరల్ మేనేజర్ ఎం రామ్ రెడ్డి తదితర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఐఎంఏ బిల్డింగ్ కమిటీ చైర్మెన్‌గా బందెల మోహన్ రావు

శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ వైద్యనిపుణులు



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ :
కార్పొరేషన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ శాఖ ఐఎంఏ హాల్లో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గతంలో ఐఎంఏ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ శాస్త్రి, డాక్టర్ ఝూన్సీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో (జాతీయ కార్యవర్గ సభ్యులు) సొమ్ములు డాక్టర్ బందెల మోహన్ రావు ను సీనియర్ వైద్య నిపుణులు.. ఐఎంఏ కార్యవర్గ సభ్యుల సమక్షమున వరంగల్ బ్రాంచ్ బిల్డింగ్ కమిటీ చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ పదవి రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షులు, సీనియర్ డాక్టర్లు పలువురు ప్రముఖులు డాక్టర్ బందెల మోహన్ రావు కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా అన్వర్ మియా, డా.నాగార్జున రెడ్డి, డా.కస్తూరి ప్రమీల, డా.సంధ్య రాణి, డా. వద్దిరాజు రాకేష్ , డా. ఆనంద్ భోకరే, డా. సుధాకర్ రెడ్డి డా. అశోక్ రెడ్డి, పాల్గొన్నారు.

# డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వరంగల్ పోలీస్ అధికారులు

అభినందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు రాష్ట్ర పోలీస్ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు గతంలో పనిచేసిన పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను నియంత్రించడంతో పాటు, గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నేరస్థులకు పది సంవత్సరాలకు పైగా జైలు శిక్ష పడటంలో కృషి చేసినందుకుగాను హైదరాబాద్ పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ డీజీపీ చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కమిషరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో కెయూసి ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, సుబేదారి ఇన్స్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, సంగెం ఎస్.ఐ నరేష్, మీల్స్‌కాలనీ హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్ ఉన్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలను అందుకున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# గొర్రె రాజు మృతి భాదకరం గ్రామస్థులు..

ప్రభాత వార్త ఎల్కతుర్తి :
మండలములోని దామేర గ్రామములో ఆటో డ్రైవర్ గొర్రె రాజు 48 శనివారం రోజున చెందడం బాధాకరమని ఆయన అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని గమనించిన గ్రామస్తులు తండోప తండాలుగా వచ్చి



మృతి చెందిన విషయాన్ని అడిగి తెలుసుకొని ఆవేదన వ్యక్తం చెందారు రాజు గురించి ఆవేదనవ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ....రాజు మంచి వ్యక్తి అని మృతి చెందిన విషయాన్ని గమనిస్తూ ఆవేదన వ్యక్తంచేశారు..మృతునికి కుమారుడు కుమార్తెలు ఉండగా ఒక కుమార్తె ఇటీవలే పెళ్లి అయినా విషయాన్ని గుర్తు చేశారు....

# రోడ్డు ప్రమాదంలో హెల్త్ అసిస్టెంట్ రమేష్ మృతి



ప్రభాతవార్త ఎల్కతుర్తి : మండల కేంద్రములో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వకుళభరణం రమేష్ శుక్రవారం రాత్రి హుజరాబాద్ లో కారు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు శుక్రవారం రోజున విధులను ముగించుకొనివెళుతూ 7 గంటల మధ్యలో తన బైక్ పై వెళ్తున్న క్రమంలో కారు తాగడంతో తీవ్రగాయాలు కాగా స్థానికులు 108 ద్వారా ప్రభుత్వసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ విషయాన్ని తెలుసుకున్న మండల ప్రజలు ఆస్పటల్ సిబ్బంది తోటి మిత్రులు కన్నీరు మున్నీరుగ విలపించారు..

# వారం రోజుల్లో డేటా ఎంట్రీ పూర్తికావాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 23 (ప్రభాతవార్త) :* జిల్లాకేంద్రంలోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ చేస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే డేటా ప్రక్రియను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులతో కలిసి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడురోజుల్లో సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సర్వే ప్రక్రియకు కావాల్సిన సామాగ్రిని సమకూర్చాలని, ఈ డిస్ట్రిక్ మేనేజర్‌ను ఆదేశించారు. అంతకుముందు అధికారులతో



కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించి డేటా ఎంట్రీని వేగవంతంగా అలాగే పక్కాగా జరిగేందుకు పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. సర్వే ఆన్‌లైన్‌ప్రక్రియను ప్రతీ ఒక్కరూ చాలెంజింగ్‌గా తీసుకోవాలని సకాలంలో పూర్తిచేసి విజయవంతం చేయాలన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రకారం ప్రతీ కుటుంబం నుంచి వివరాలను సేకరించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని, అలాగే డేటా ఎంట్రీలో కూడా ఎలాంటి తప్పులు దొర్లకుండా ప్రతీ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో గోపీరాం, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఈ డిస్ట్రిక్ మేనేజర్ గౌతంరెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శ

*బచ్చన్నపేట, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



బాధిత కుటుంబాలను డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు దూసరి సాయిబాబా, ఎనుగుల కరుణాకర్ తోపాటు ముసిని శ్రీనివాస్‌ల కుటుంబాలను, అలాగే అనారోగ్యానికి గురైన గడిపె సిద్దినర్సయ్య, తమ్మడి శంకరయ్య లను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితోపాటు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేత వెంకటాచారి లు ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున అందచేశారు. మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు వేముల వెంకట్, మసూద్, కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, పిట్టల శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రచార యాత్ర

*రఘునాథపల్లి, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా కళాయాత్రను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈసందర్భంగా శనివారం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కోమల్ల, కంచనపల్లి గ్రామపంచాయతీల వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత సౌకర్యం, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, వడ్డీలేని రుణాలు, రైతుల రుణమాఫీ, స్కిల్‌డెవలప్మెంట్ వేలాది ఉద్యోగాల కల్పన ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసునతన్న సంక్షేమ పథకాలను, సాంస్కృతిక సారథి కళాకారులు ఆట పాటలతో ఆలపించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న సాంస్కృతిక సారథి కళాకారులు, జనగామ శంకర్, పినమల సాంబయ్య, గడిపె బాలయ్య, భావండ్ల పల్లి చిరంజీవి, తిప్పర్తి శ్రీనివాసులు, ఎడవల్లి విజయ, ముక్కెర సంపత్‌కుమార్, బొమ్మెర రవి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ

*పాలకుర్తి, నవంబరు 23 (ప్రభాతవార్త) :* పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను ఎంపీడీవో రాములు ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యం, వంటగది సిబ్బంది పనితీరు స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ రేణుక, ఎంపీడీవో విద్యార్థితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారికి భవిష్యత్ మార్గ నిర్దేశం చేశారు.



## సేవాలాల్ సేన మండల గిరిజన మహాసభ

*తరిగొప్పుల, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు సభావత్ అల్లుతినాయక్ ఆధ్వర్యంలో మండల మహాసభ సందర్భంగా మండలకేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాలుబాయ్ తండా, అమర్గడ్ క్షేత్రం, జ్వాలాముఖి దేవాలయ ప్రాంగణంలో శనివారం సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సెంట్రల్ కమిటీ, సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ధరావత్ ప్రేమ్‌చంద్‌నాయక్, జాతీయ అధ్యక్షుడు చినబాబునాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. మ జాతి గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కుల సాధనకై మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో ఏర్పడ్డ సేవాలాల్ సేన 9సంవత్సరాలుగా కొనసాగిన సుదీర్ఘమైన పోరాటంతో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పరుచుకోవడం జరిగిందన్నారు. తెలంగాణలో 40లక్షల జనాభా ఉన్న గిరిజన సమాజం రాజ్యాధికారమే లక్ష్యంగా అందరూ ఏకతాటిపైకి వచ్చి కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు మహేందర్‌నాయక్, మల్లాకాజీగిరి జిల్లాప్రధానకార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్, సాంస్కృతిక కళాకారుడు ఎస్సీనాయక్, కోయల్‌ఘడ్ పీఠాధిపతి రమేష్‌గిరి మహారాజ్, జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య జూంలాలన, మాజీ సర్పంచ్‌లు, తండాల సేవాలాల్‌సేన అధ్యక్ష ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కలిసారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి అలాగే తొర్రూరు బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

**- సీఐ పి.దామోదర్‌రెడ్డి**

*జనగామ టౌన్, నవంబరు 23 (ప్రభాతవార్త) :* జనగామ పట్టణంలో రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ సెంటర్‌లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి పోలీసులు, మున్సిపల్ అధికారులు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగింపచేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడంలో వ్యాపార, వాణిజ్య వర్గాలతోపాటు ప్రజలు కూడా పోలీసులకు, మున్సిపల్ వారికి సహకరించాలని సీఐ దామోదర్‌రెడ్డి సూచించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించే కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## గుణాత్మక విద్య-నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



గుణాత్మక విద్యతోపాటు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని హన్మకొండ రోడ్డులో ఉన్న తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించేందుకు మంచి ఫుడ్ ఐటమ్స్‌తో మెనూ రూపొందించిందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందుతుందని, వారానికి మాసానికి నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ అందచేయడంతోపాటు పండ్లు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భోజనం అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు.

## మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపట్ల సంబరాలు

*పాలకుర్తి, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మహారాష్ట్రలో బీజేపీ గెలుపొందినందుకు మండలంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, అధికార ప్రతినిధి నిరంజన్, మండల అధ్యక్షులు దుంపల సంపత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, జిల్లా సీనియర్ నాయకులు భాగాల నవీన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్,గోనె అమరేందర్, పబ్బు సంతోష్, ఎఫ్ఎస్‌సిఏ డైరెక్టర్ ఈర్ల రాజు, లకావత్ రవి, పిట్టల సైదులు, గణగాని రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దాతల సహకారం

*బచ్చన్నపేట, నవంబరు 23 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బకుంటపల్లిలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, టై బెల్టు ఐడీ కార్డులు, పాఠశాల పూర్వ విద్యార్థి రొండ్ల దినేష్ సహకారంతో రూ.20వేలు విలువైన మైక్‌సెట్ పాఠశాలకు అందించారు. దినేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమీర్, ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత, మమత, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రత్నం, రఘుమూర్తి, రజిత, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో హద్దులు మీరి ప్రవర్తిస్తున్న పోలీసులు

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త



కాంగ్రెస్ పాలనలో పోలీసులు హద్దులు మీరి ప్రవర్తిస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బిఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి, జడ్పిటిసి, మాజీ మార్కెట్ చైర్మన్లు క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, పీఎసిఎస్ చైర్మర్లు, ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని, పోలీస్ చర్యలు హద్దులు మీరాయని, ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు, రాసిన పరిష్కారం లేదన్నారు. మున్సిపాలిటీల్లో గ్రామాలలో తండాలలో భూతగాదాలలో పోలీసుల జోక్యం పెరిగందన్నారు. అమాయకులపైన ముఖ్యంగా గిరిజనుల పైన దళితులపైన, బలహీన వర్గాలపైన, పోలీసులు ఏకపక్షంగా కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్న ఎస్ఐ, సీఐలను గుర్తించాం, వారికి దీటుగా మండల పార్టీలు పనిచేయాలన్నారు. జరుగుతున్న అవినీతి, అక్రమ కేసులపైన రాష్ట్ర స్థాయి ఏజెన్సీలు సంప్రదించి న్యాయపోరాటం చేస్తామన్నారు. హైకోర్టును ఎస్సీ, ఎస్టీ, కమీషన్లతో పాటు హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయడానికి, బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్లను ఏర్పాటు చేశామన్నారు. నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట పోలీసుస్టేషన్‌లో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలు, పోలీసులు చేస్తున్నా అవినీతి అక్రమాలపైన అన్ని ఆదారాలు ఉన్నావన్నారు. అవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు నరసనలు, ధర్నాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్ని కేసులు అయినా భయపడవద్దు, పార్టీ అండగా ఉంటుంది. ఎవరి పైన కేసు జరిగిన దానికి నేనే బాధ్యత వహిస్తానన్నారు. ఈ నెల 25వ తేదిన మహబూబాబాద్ జిల్లాలో జరిగే లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. చరిత్ర మలుపు తిప్పిన రోజు నవంబర్ 29 కేసిఆర్ దీక్ష దివాస్‌ను నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. త్వరలో కేసిఆర్ సమక్షంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఉంటుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి నేను స్వయంగా కేసిఆర్‌ని ఒప్పించి అనేక నిధులను తీసుకువస్తే నేడు వాటిని రద్దు చేపించారన్నారు. వీటిపైన నిరసనలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలు రైతుల సమస్యలు అయిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధాన్యం, పత్తి కొనుగోళ్లకు దిక్కులేదు. సంవత్సర కాలంలో ఒక్క ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం నర్సంపేట నియోజకవర్గంలో జరగలేదన్నారు. నేను తెచ్చిన నిధులతోనే పనులు జరుగుతున్నవి ప్రారంభోత్సవాలు జరుగుతున్నవన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మీ పాలనలో అక్రమ అరెస్టులు గుర్తుకు లేదా

### -మాజీ సొసైటి చైర్మన్ పాలాయి రవికుమార్

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త



ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసుల పేరుతో అబద్ధపు ప్రచారాలు చేయడం సరైంది కాదని పదేండ్ల పాలనలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టింది గుర్తుకు లేదా అని కాంగ్రెస్ నాయకుడు నర్సంపేట మాజీ సొసైటి చైర్మన్ పాలాయి రవికుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టి పార్టీలో చేర్చుకున్న సంఘటనలు మరిచిపోయారా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి బిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకున్నప్పుడు లేని ఇబ్బంది ఇప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే కేసిఆర్, ఇతర నాయకులకు మింగుడు పడటం లేదని, మీరు గతాన్ని మరిచిపోవడం విడ్డూరంగ ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిస్థితి చూస్తుంటే అధికారం లేక గింజుకుంటున్నట్లు ఉందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బందించినప్పటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతియుత పద్ధతులను పాటించారని ప్రస్తుత బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులను కార్యకర్తల్లాగా పోలిస్టేషన్‌లను బిఆర్ఎస్ పార్టీ ఆఫీసుల్లాగా మార్చుకొని శాఖను నిర్వీర్యం చేసింది బిఆర్ఎస్ నాయకులు కాదా అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడువక ముందే బిఆర్ఎస్ నాయకుల అయోమయం చూస్తుంటే ప్రజలకు విస్మయం కలుగుతుందన్నారు.

## ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహనీయుడు కాళోజీ

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహనీయుడు కాళోజీ అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కొర్ర గబ్బర్ సింగ్ అన్నారు. శనివారం నర్సంపేట ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దికాయల రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట రమేష్ మొదలగు వారు పాల్గొని ఉద్యమకారుల ఐక్యవేదిక నర్సంపేట మండలం అధ్యక్షులుగా కొర్ర గబ్బర్ సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని మాట్లాడుతూ వరంగల్ ఉద్యమ బిడ్డ కాళోజీ తన యొక్క జీవితాన్ని అంకితం చేస్తూ తన యొక్క రచనల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని 1969 నుండి మలిదశ 2001 వరకు తిరిగి 2001 ఉండి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహనీయులు కాళోజీ తన రచనలలో ఒక వ్యక్తి పుడతాడని తిరిగి మరణిస్తాడని అతను జీవించినంత కాలం సమాజానికి ఏదో విధంగా ఉపయోగపడాలి చెబుతూనే తాను తెలంగాణ కోసం ఎన్నో అవమానాలు చిత్కారాలు భరించి తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఈ సమావేశంలో జన్మ శ్రీను, ప్రభాకర్, ఈశ్వర్, రాజు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలి

నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త





ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కందకట్ల రమేష్ అన్నారు. శనివారం టీఎసన యుటిఎఫ్ ఆరవ మండల మహాసభ ఈ చంద్రశేఖర్ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలో జరిగింది. ఈ మహాసభల పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్నటువంటి నిర్మాణపు పనులను భవనాల కలరింగ్ వాష్‌రూమ్స్ నిర్మాణం విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన బల్లలు ఇతర ఫర్నిచర్‌ను వెంటనే అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని పాఠశాలలో గుణాత్మక విద్యను అందించడానికి ఉపాధ్యాయ లోకం నిరంతరం కృషి చేయాలని అన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న మెడాకల్ సమస్యలన్నింటినీ సత్వరమే పరిష్కరించి వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. తదనందరం ఆరవ మండల మహాసభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎండి రాయబోస్, జడ్పిహెచ్ఎస్ గురిజాల ప్రధాన కార్యదర్శిగా పి హర్జియ, ఎంపియుపిఎస్ ఏనుగల్లు కోశాధికారిగా బి అర్జున్‌సాగర్, జడ్పిహెచ్ఎస్ మహేశ్వరం ఉపాధ్యక్షులుగా సామల ఇంద్రాణి, ఎంపీపీ ఎస్ మహేశ్వరి, పి కుమారస్వామి, మహేశ్వరం కార్యదర్శులుగా ఈ చంద్రశేఖర్ జెడ్పిహెచ్ఎస్ గురిజాల వీ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని మందపల్లి గ్రామంలో ఇటీవల వరికెల గోవర్ధన్ మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో మండల వర్కింగ్ ప్రెసిడెండ్ ఒలిగె నర్సింగరావు, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ దంజ్యానాయక్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు డ్యాగం శివాజీ, మండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మండల నాయకులు, బండారి ప్రకాష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు వరికెల కమలాకర్, రగుసాల శివాజీ, గోపి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చేయాలి

### -మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

### -అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 23, ప్రభాతవార్త



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పౌష్టికాహారం అందేలా చేయాలని ఎంపిడివో డా. అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డిలు అన్నారు. మండలంలో శనివారం నాచినపల్లి, తొగర్రాయి, పోనకల్, బిక్కాజిపల్లి, లక్ష్మీపురం, బందంపల్లి, కేశవపురం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడి కేంద్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ముందుగా పాఠశాలలో విద్యార్థుల రిజిస్టర్‌ను అంగన్‌వాడి కేంద్రాలకు ఎంత మంది విద్యార్థులు వస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు చిన్న పిల్లలకు వచ్చే విధంగా చేయాలన్నారు. పాఠశాలకు ఎంత మంది ఉపాధ్యాయులు వస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు రుచికరమైన ఆహారం అందేవిధంగా చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

నెక్కొండ, నవంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని దీక్షకుంట్ల గ్రామ మాజీ పదో వార్డు మెంబర్ తోట యాకయ్య తల్లి తోట కమలమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట నెక్కొండ మండల మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణి, దీక్షకుంట్ల నాయకులు ఓంకార్, అందె వీరన్న, కూస సాంబమూర్తి, వల్లాజీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రధానితో యువత తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు

**-నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

వికసిత్ భారత్-యంగ్ లీడర్స్ డైలాగ్, కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీతో యువత తమ అభిప్రాయాలను ప్రత్యక్షంగా పంచుకునేందుకు గొప్ప అవకాశం ఉందని మేరా యువభారత్ వేదికగా ప్రారంభం కాబోతున్న వికసిత భారత్ ఛాలెంజ్ అని, నవంబర్ 25 నుంచి డిజిటల్ క్విజ్ నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అన్నారు. యువత భాగస్వామ్యం కోసం భారత ప్రభుత్వం ఒక కొత్త వేదికను ప్రారంభించింది. 2025లో జరిగే నేషనల్ యూత్ ఫెస్టివల్ స్థానంలో వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జాతీయభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్న ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా దీనిని రూపొందించారని తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి జిల్లా అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతూ..2025 జనవరి 11,12 తేదిల్లో జాతీయ యువజనోత్సవం (నేషనల్ యూత్ ఫెస్టివల్) సందర్భంగా వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ జరుగుతుందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ ఈ వారం మొదట్లో ప్రకటించినట్లు తెలపారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 3000 మంది యువనేతల మధ్య ముఖాముఖీ జరుగనుంది. వికసిత భారత్ ఛాలెంజ్ అనేది నాలుగంచెల పోటీ. యువత ఇందులో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవచ్చు. యావత్ భారతదేశంతో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2024 నవంబర్ 25 నుంచి డిసెంబర్ 5 వరకు అఖిల భారత ఛాలెంజ్ మై భారత్ వెబ్సైట్లో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. 15 నుంచి 29 ఏళ్ళ మధ్య వయసున్న వారంతా ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.మేరా యువభారత్(ఎంవై భారత్) వేదికగా జరిగే ఈ క్విజ్‌లో భారత్ సాధించిన ప్రముఖ విజయాలపై వారి పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు. వికసిత భారతన యంగ్ లీడర్స్ డైలాగ్-నేషనల్ యూత్ ఫెస్టివల్, 2025కు సంబంధించిన అన్ని వివరాలూ మేరా యువభారత్ వెబ్ సైట్ అందుబాటులో ఉంటాయి. వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ప్రధాన లక్ష్యాలను ప్రస్తావిస్తూ .. రెండు ప్రధాన లక్ష్యాల ఆధారంగా ఈ యేడు జరిగే కార్యక్రమానికి ప్రణాళికను



రూపొందించినట్లు అన్వేష్ చింతల పేర్కొన్నారు. మొదటిది- రాజకీయాల్లోకి కొత్త యువనేతలను తీసుకురావడం, రాజకీయేతర నేపథ్యం ఉన్న లక్ష మంది యువతను ఈ రంగంలో భాగస్వాములను చేయాలని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా దీనిని చేపట్టబోతున్నారు. రెండోది- పారదర్శకమైన, ప్రజాస్వామిక, ప్రతిభ ఆధారిత ఎంపిక విధానం ద్వారా వికసిత భారత్ కోసం యువత అర్థవంతమైన సహకారాన్ని అందించేలా చూడడం వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ముఖ్య లక్ష్యాలను వివరిస్తూ "యువ ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం, వికసిత భారత్ కోసం వారి ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికను అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం" అని చెప్పారు. వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పెద్ద సంఖ్యలో ఈ నెల అనగా నవంబర్ 25 నుంచి డిసెంబరన 5 వరకు వెబ్‌సైట్ నందు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా యువతకు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల పిలుపునిచ్చారు.

# ఉపరితల గనిలో పనులు బంద్

**కేటికే ఓసీపీ 02 పనులను నిలిపిన నిర్వాసితులు**

**గత మూడు రోజులుగా బొగ్గు ఉత్పత్తి, ఓబి పనులు బంద్**

**మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న నిర్వాసితులు**



భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త

పునరావాస ప్యాకేజీ చెల్లింపులో జాప్యం చేయటాన్ని నిరసిస్తూ ఓసీపీ 02 నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. ఈనెల 21 నుండి కేటికే ఓసీపీ 02లో బొగ్గు ఉత్పత్తితో పాటు ఓవర్‌బర్డెన్ పనులను అడ్డుకున్నారు. దీంతో బొగ్గు ఉత్పత్తితో పాటు ఓబి పనులు గత మూడు రోజులుగా నిలిచిపోవటంతో సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతున్నది. మూడు రోజులుగా నిర్వాసితులు చేపట్టిన ఆందోళన విరమించుటకు సింగరేణి, రెవిన్యూ, పోలీస్ అధికారులు తీవ్ర ప్రయత్నం చేసినా వారు నిరసన ప్రదేశంను వదిలి వెళ్లటం లేదు. తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు నష్టపరిహారం చెల్లించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని వారు ప్రకటించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 కింద గడ్డిగానిపల్లి గ్రామంను ఆర్అండ్ఆర్ ప్యాకెజి కింద స్వాధీనం చేసుకోవటం కోసం 38 ఎకరాల 33 గుంటల భూమిని సింగరేణి, రెవిన్యూ శాఖ సర్వే నిర్వహించిన అనంతరం సింగరేణి సంస్థ పునరావాసం కోసం రెవిన్యూ శాఖకు గత ఏడాది నవంబర్ నెలలో రూ. 102 కోట్లు డిపాజిట్ చేసింది. అంతే కాకుండా సుమారు 800 మందికి పునరావాసం కింద మంజూర్‌నగర్ రామప్ప కాలనీ సమీపంలో భూములను కేటాయించి, అట్టి స్థలంలో మౌళిక సదూపాయాల కల్పనకు నిధులను కూడా కేటాయించారు. అట్టి స్థలంలో మౌళిక సదూపాయాలను కల్పించటం కోసం పనులను సైతం ఇటివల చేపట్టారు. 2015 నుండి పునరావాస ప్యాకేజి కోసం నిర్వాసితులు ఎదురు చేస్తుండగా సర్వేల పేరుతో జాప్యం చేస్తుండటం వలన భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా గత కొద్ది రోజుల క్రితం గడ్డిగానిపల్లి గ్రామ నిర్వాసితులు ఆందోళన చేపట్టగా అధికారులు ఇచ్చిన హామీ మేరకు విరమించారు. కాగా అధికారులు ఇచ్చిన గడువు ముగిసినా పునరావాసం కింద నష్టపరిహారం అందకపోవటంతో ఆగ్రహించిన నిర్వాసితులు ఈనెల 21 నుండి ఆందోళనకు దిగారు.

**ఆందోళనతో సింగరేణికి నష్టం.....**

భూనిర్వాసితులు చేపట్టిన ఆందోళన నేపద్యంలో కేటికే ఓసీపీ 02లో బొగ్గు ఉత్పత్తితో పాటు ఓబి పనులు ఎక్కడి కక్కడే నిలిచాయి. మూడు రోజుల అందోళన మూలంగా సింగరేణికి 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం ఏర్పడగా రూ. 6 కోట్ల నష్టం, 150000 క్యూబిక్ మీటర్ల ఓబి వెలికితీత నిలిచి పోగా సుమారు 2 కోట్లు నష్టం జరిగిందని సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. నిర్వాసితులు చేపట్టిన అందోళన విషయంను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవటం జరిగిందని, నష్టపరిహారం కోసం సింగరేణి సంస్థ రెవిన్యూ శాఖకు రూ. 102 కోట్లు డిపాజిట్ చేసిందన్నారు.

**అధికారులు మారటం వలన జాప్యం.....**

తమకు చెందిన ఇండ్లు తదితర నిర్మాణాలు, భూములను సింగరేణి అవసరాల కోసం ఇస్తుండగా నష్టపరిహారం చెల్లించటంలో జాప్యం జరుగుతుందని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే పనులను పూర్తి చేసినా కూడా నష్టపరిహారం చెల్లించటంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. సింగరేణి వారిని అడిగితే రెవిన్యూ శాఖకు డిపాజిట్ చేసినామని చెబుతున్నారని, రెవిన్యూ వారిని అడిగితే పట్టించుకోవటం లేదని నిర్వాసితులు ఆరోపించారు. రెవిన్యూ అధికారులు పదేపదే ట్రాన్స్‌ఫర్ కావటం వలన మాకు నష్టపరిహారం చెల్లించటంతో ఆలస్యం జరుగుతుందన్నారు. నష్టపరిహారం చెల్లించటం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు ఆర్‌డిఓ నెల రోజులోపు నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయనందున, దిక్కుతోచక తిరిగి అందోళన చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం అందేవరకు ఆందోళన కొనసాగిస్తామని నిర్వాసితులు బౌతు రమేష్, చల్లూరి సమ్మయ్య, సెగ్గెం రంజిత్, చల్లూరి కిషోర్, కొత్తపల్లి సుధాకర్, సెగ్గెం రాజసమ్మయ్య, నాగపురం భాగ్య, ఆకుదారి స్వప్న, చౌతు నాగమణి ప్రకటించారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## పదేళ్లలో స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగలేదు

**కార్మిక సమస్యలపై ఏఐటియుసి పోరాటం**

భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త



సింగరేణిలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు స్ట్రక్చర్ మీటింగ్‌లు నిర్వహించలేదని సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో గేట్ మీటింగ్ ఫిట్ సెక్రటరీ సదయ్య అద్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఏఐటియుసి గెలిచిన అనంతరం కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న స్ట్రక్చర్ సమావేశం చాలా కాలం అనంతరం జరగబోతున్నదని పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల పరిష్కారంకు ఈ స్ట్రక్చర్ మీటింగ్‌లలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. గతంలో గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ హయాంలో స్ట్రక్చర్ మీటింగ్‌లు పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఈ సమావేశంలో నాయకులు గంగసరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త



క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి నరేష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను సీఐ నరేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సబ్ జూనియర్స్ ఎంపిక పోటీలలో భాగంగా అండర్ 8, 10, 12 సంవత్సరాల బాలబాలికలకు పరుగుపందెం 50, 100, 300, 600 మీటర్లు, లాంగ్ జంప్, జావలిన్‌త్రో, స్టాండింగ్ బ్రాడ్‌జంప్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరచిన 25 మంది క్రీడాకారులను డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో అద్యక్షులు పొక్కూరి చిన్న రాజయ్య, ఉపాద్యక్షులు పర్స శ్రీనివాస్, జాగరి అజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సాంబమూర్తి, బి ప్రసాద్, కోశాధికారి బెడిక రాజయ్య, కోచ్ ఐశ్వర్య, పీఈటీలు వీరన్న, రాజు, ఎండి గౌస్‌పాష, నిరంజన్‌రెడ్డి, రవికుమార్, కే రాజన్న, పూర్ణిమ, మమత, గౌతమి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐఎన్‌టియుసి సమావేశం

భూపాలపల్లి, నవంబర్23, ప్రభాతవార్త

సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) అనుబంద కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ మొదటి సమావేశం ఆదివారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశంకు ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ధర్మపురి, నర్సింహారెడ్డి హాజరు అవుతున్నందున ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

# రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్న రూరల్ సిఐ సర్వయ్య

*మహబూబాబాద్,నవంబర్23,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య గంజాయి కేసులో 11కన్విక్షన్స్, 39మంది జైలు శిక్ష చేదన కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిడంతో శనివారం రాష్ట్ర డిజిపి జితేందర్ రూరల్ సిఐ సర్వయ్యకు రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి కేసులకు సంబందించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అన్నారు.



ఒక కేసులో దోషికి శిక్ష పడాలంటే కోర్టు డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అభినందనలు తెలిపారు.

## పదొవ తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటిస్థానంలో ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,నవంబర్23,ప్రభాతవార్త:*



రాబోయే పదొవ తరగతి పరీక్షల్లో మహబూబాబాద్ జిల్లాను మొదటిస్థానంలో నిలుపాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యాసంస్థల్లో అత్యుత్తమమైన బోధనలు అందించడానికి ఉపాధ్యాయ బృందం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల హాజరుశాతం 100శాతం వచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రతి సబ్జెక్టుల్లో విద్యార్థులు పట్టుసాదించేందుకు పక్కా ప్రణాళికతో ఉపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండేలా చూడాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. వైద్యఆరోగ్య సమన్వయంతో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆర్‌బిఎస్‌కె క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. సమాజానికి భావిభారత పౌరులను అందించే మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, ఎంఈవోలు, ప్రొగ్రాం ఆఫీసర్స్ అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబందనలు పాటించాలి

**-ఆసుపత్రులను తనిఖీ చేసిన డియంహెచ్‌వో మురళీధర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్23,ప్రభాతవార్త:*



ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రభుత్వ నిబందనలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో ధరల పట్టిక ఉండాలన్నారు. ఫైర్‌సెఫ్టి మెసెంజర్స్‌కు చెందిన పరికరాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం నమోదు చేయించుకోవాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో వారి వెంట డిప్యూటి మాస్‌మీడియా అధికారి ఒకప్పు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి**

*మహబూబాబాద్ రూరల్,నవంబర్23,ప్రభాతవార్త:*



ప్రభుత్వ నిబందనల మేరకు ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి తెలిపారు. శనివారం మండల ంలోని ముడుపుగల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు శుద్ధిచేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం నుండి ఆరు లారీల ధాన్యాన్ని ఇప్పటికే తరలించడం జరిగిందని, రైతుల పూర్తిగా నిబందనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలన్నారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖిల్లో వారి వెంట డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, ఎపిఎం తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు క్రీడాపోటీలు

*మహబూబాబాద్ టౌన్,నవంబర్23,ప్రభాతవార్త:*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాకేంద్రంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆద్వర్యంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శిరీష క్రీడాపోటీలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మనోధైర్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. దివ్యాంగులను ప్రోత్సహించేలా ప్రతి సంవత్సరం చెస్, క్యారం, చార్ట్‌పుట్, ట్రైసైకిల్ తదితర క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్నామన్నారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి జ్యోతి, పిఈటిలు, దివ్యాంగులు బూర్ల ఉపేందర్‌గౌడ్, మల్సూర్, సయ్యద్ ఖాజా, రషీదా, జమ్ముల వేణు, యాకుబ్‌పాషా, వినోద్‌రెడ్డి, దూపటి సునిల్, సురేష్, సిబ్బంది రాజు, వెంకన్న, బిక్షపతి, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

## వాయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం

**-సంబరాలు నిర్వహించిన వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్,నవనంబర్23,ప్రభాతవార్త:*



కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌కు ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ 4లక్షలకు పైచిలుకు భారీ మెజార్టీతో గెలువడంతో శనివారం ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ మనుమరాలైన ప్రియాంకగాంధీ మొదటిసారిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని భారీ మెజార్టీతో గెలుపొందడం హర్షించతగ్గ విషయం అన్నారు. ప్రియాంకగాంధీ విజయం రాబోయే దేశ ఎన్నికల్లో ప్రభావితం చేయనుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం చెపట్టబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒబిసి పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, శంకర్‌నాయక్, చెన్న సీతారాములు, నారాయణ, కొత్త యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,నవంబర్23,ప్రభాతవార్త:*



రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని వీరారం, ఎల్లంపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలికసౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ట్యాగ్ చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రైతులను రాజు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్ధతు ధర పొందాలని సూచించారు. పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, ఎపిఎం రాములు, యుగంధర్‌రెడ్డి, తాజుద్దిన్, ఐలమల్లు, విజయ్‌నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్న బయ్యారం ఎస్సై

*బయ్యారం,నవంబర్23,ప్రభాతవార్త:*



పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను బయ్యారం ఎస్సై తిరుపతికి శనివారం రాష్ట్ర డిజిపి జితేందర్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌డిపిఎస్ కేసుల పరిష్కారానికి కృషిచేసినందున డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని బయ్యారం ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అభినందించారు.

## సేవాలాల్ సేన ప్రజా రగ్‌జోళ్ యాత్ర కరపత్రాల ఆవిష్కరణ

*మహబూబాబాద్,నవంబర్23,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సేవాలాల్‌సేన ప్రజా రగ్‌జోళ్ యాత్ర కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందసర్భంగా సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపకులు ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా ప్రజా రగ్‌జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాల్లో ప్రారంభించడం జరిగిందన్నారు. డిసెంబర్ 8న ఈ యాత్ర ప్రారంభమవనుందని తెలిపారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా అనేక విజయాలు సాదించుకున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం 6శాతం నుండి 10శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషిచేయడం జరిగిందన్నారు. సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్రప్రభుత్వం అధికారింగా నిర్వహించడం, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో సేవాలాల్ కీలకభూమిక పోషించిందన్నారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 15కోట్ల బంజారాలు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం 8వ షెడ్యుల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలన్నారు. సేవాలాల్‌సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు సేవాలాల్ సేనలో అన్ని జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో సేవాలాల్‌సేన బలోపేతంకై కృషిచేస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. సేవాలాల్ సేనలో మహిళలకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు. అంతేగాకుండా మహిళలు ఉన్నతస్థాయికి చేరుకొని మహిళ అంటే అబల కాదు ఆదిపరాశక్తి అని నిరూపించాలన్నారు. సేవాలాల్ సేన అంటే ఒక పేరు కాదని ఒక వ్యవస్థ, ఒక నినాదం, ఒక మార్గం అన్నింటికి మించి గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతులను పరిరక్షిస్తూ రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను, గిరిజన జాతి మనుగడతోపాటు సమనాత్వం, సమన్యాయం, స్వయంపాలన నినాదంతో రాజ్యాదికార సాధనే లక్ష్యంగా ఏర్పడిందే సేవాలాల్ సేన అని కొనియాడారు. అనంతరం భూక్య లక్ష్మిబాయిని సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షురాలిగా నియమించగా రాష్ట్ర బాధ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, భూక్య రవిరాథోడ్, బద్రునాయక్, పార్వతిబాయి, రవీందర్‌నాయక్, హలియానాయక్, సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



చిన్నగూడూరు,నవంబర్23,ప్రభాతవార్త: మండలంలోని విస్సంపల్లి, గుండంరాజుపల్లి, చిన్నగూడూరు, జయ్యారం గ్రామాల్లో శనివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్ధతు ధర పొందాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహకులు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సన్నాలకు రూ.500బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ఇచ్చిన హామిలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మండలానికి గతంలో ఈజీఎస్ పనులకు 60లక్షల నిధులు కేటాయించడం జరిగిందని మరో రెండు రోజుల్లో మరో 60లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి దూసుకపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరెడ్డి, రాము, ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, గునిగంటి కమలాకర్, మారబోయిన వెంకటేశ్వర్లు, వల్లూరి కృష్ణారెడ్డి, మురళీధర్‌రెడ్డి, బిక్కునాయక్, కిరణ్, రమేష్, జీవన్, జహంగీర్, ఉప్పలయ్య, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆహార నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించాలి

**ఎంపీడీవో భాస్కర్ మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

భూపాలపల్లి(గణపురం) నవంబర్ 23 ప్రభాతవార్త



మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను ఎంపీడీవో భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో వసతిగృహాలపై ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగానే ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి ఉన్నారు.

## ప్రోబెల్ పాఠశాలలో ఘనంగా ఫ్యాన్సీ డే వేడుకలు

భూపాలపల్లి (గణపురం) నవంబర్ 23 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ లో పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ ఎల్ కేజీ యూకేజీ పిల్లలు ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి ఆటలు పాటలు, డ్యాన్సులతో ఉల్లాసంగా వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకోవడం వల్ల వాళ్ల పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారని అలాగే ఈరోజు పిల్లల్లో కొత్తదనం ఆనందం ఉట్టిపడ్డాయని పిల్లల ఆనందానికి అవధులు లేవని కృష్ణ అన్నారు ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్స్ టీచర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆహార కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్నం భోజనం, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహారం కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు నాణ్యతను పాటించేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పౌర సరఫరాలు, విద్యా, ఆరోగ్య, గురుకుల, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, ఆసుపత్రి సూపరిండెంట్‌లతో ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటింపుపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ,రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహారం కల్తీ కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేపట్టాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్‌లు, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న భోజన నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు నిలువ ఉంచే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, క్రిమి కీటకాలు దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాలను గోనెసంచులు, కవర్లులో కాకుండా డబ్బాలలో నిల్వ ఉంచాలని, చికెన్, కోడి గుడ్లు, ఉల్లిపాయలు, కూరగాయలు నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్పష్టం చేశారు. ఆహారం కల్తీ జరిగే సమస్య రాకుండా చూడాలని, ఆహారం కల్తీ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే మండల ప్రత్యేక అధికారులకు, తహసీల్దార్లు, ఎంపిడిఓలకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలో, హాస్టళ్లను ఖచ్చితంగా తనిఖీలు చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించి విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలు పెట్టాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖల రెసిడెన్షియల్ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేపట్టాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలన్నారు. నాణ్యతాలేని ఆహార పదార్థాలు వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మన పిల్లలు మాదిరిగా జాగ్రత్తగా చూడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడీలలో సైతం పాలు, గుడ్లు, పప్పు ఆహార పదార్థాలు నాణ్యత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిడబ్ల్యుఓను ఆదేశించారు. ఆహార తనిఖీ అధికారులు జిల్లాలోని హాస్టల్స్, పాఠశాలలు, ఆసుపత్రులు తనిఖీ చేసి ఆహారం కల్తీ జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సైతం నాణ్యమైన వంట వండే విధంగా అవగాహన కల్పించాలని, పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు శైలజ, సునీత, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా.నవీన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్, ఆర్‌సిఓలు తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## పెద్దముప్పారంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్డీఓ గణేష్ పరిశీలించారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంను తనిఖీ నిర్వహించి,మెను ప్రకారం విద్యార్దులకు భోజనం అందించాలని,విద్యార్దులకు భోజనం వడ్డించే సమయంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు,డిప్యుటి తహశీల్దార్ శ్రీలత,అర్ఐ నజీమొద్దీన్,రికార్డు అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెనుతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలి

నర్సింహులపేట,నవంబర్ 23, ప్రభాతవార్త



విద్యార్దులకు మెనుతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని స్దానిక తహశీల్దార్ చప్పిడి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి వసతి గృహాలను,కొనుగోలు కేంద్రాలను వంతడుపల గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రత్యేక శిభిరంను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.....విద్యార్దులు శ్రద్దతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ప్రతిరోజు మెనుప్రకారం భోజనం అందించాలని విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్దులతో మాట్లాడుతూ..ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కాడెద్దుకు దహాన సంస్కారాలు

ఇనుగుర్తి,నవంబర్ 23, ప్రభాతవార్త



కన్నవారికి దహాన సంస్కారాలు నిర్వహించని ఈరోజుల్లో కాడెద్దుకు దహణ సంస్కారాలు నిర్వహించిన అరుదైన సంఘటన శనివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రానికి చెందిన అనువుల నర్సయ్య నిర్మల దంపతులకు చెందిన కాడెద్దు ప్రమాధవశాత్తు బావిలోపడి మరణించగా దానికి గొయ్యితీసి దాహాన సంస్కారాలు చేశారు. కాగ రైతు మాట్లాడుతూ... ఉదయం నుండి మద్యాహ్నం వరకు ఈఎద్దుతో విత్తనాలు వేసి మద్యాహ్నం భోజనం కోసం వాటికి మేతవేసి తిరిగి సాయిత్రం నాగలికట్టెందుకు సిద్దమవ్వగా వచ్చి చూసెవరకు బావిలో పడి మృతి చెందిందని భోరున విలపిస్తూ తెలిపారు.కాగ మృతి చెందిన ఎద్దుకు గోతితీసి పూడ్చివేసి దహాన సంస్కారాలు చేసినట్లు తెలిపారు.

# ప్రాన్ నంబర్ కేటాయించి జీతాలు అందించాలి

### గిశిగినీ జిల్లా అధ్యక్షుడు బాలస్తి రమేష్ గూడూరు,

*నవంబర్ 23, ప్రభాతవార్త*

డి ఎస్ సి 2024 ద్వారా నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయుల ప్రాన్ నెంబర్ కేటాయింపు ఆలస్యంపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( గిశిగినీ) జిల్లా అధ్యక్షుడు బాలస్తి రమేష్ శనివారం గూడూరు ఎస్ టి ఒ ను కలిసి మాట్లాడారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయుల నియామకం అక్టోబర్ 10న జరిగి రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు ప్రాన్ నంబర్ రాకపోవడం వల్ల ఉపాధ్యాయుల వేతనాల్లో జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు



ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలతో ముడిపడి ఉన్న ప్రాన్ నంబర్ ను వెంటనే ఉపాధ్యాయులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్ కిరణ్, ఊకె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చెయ్యాలి

*కేసముద్రం నవంబర్ 23 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేస్తూ పేదలకు సరైన వైద్యాన్ని సకాలంలో అందించాలని ప్రగతి శీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా (పి)జిల్లా ప్రధాన కార్యదర్శి కంధాల రంగయ్య అన్నారు. కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పి వై ఎల్ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి వై ఎల్, పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సర్వే చేస్తున్నామని తెలిపారు . ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజు దోపిడీని అరికట్టాలని ,ప్రభుత్వ హాస్పిటల్స్ ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవటం తో ప్రజలు తప్పని పరిస్థితి లో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని, దీనిని ఆసరా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టం రాజ్యం గా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. టెస్ట్ ల పేరుతో మందుల పేరు తో లక్షల రూపాయ బిల్లులు వేస్తున్నారని అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ అవకాతవకలు జరుగుతున్నాయాని దీని పై ప్రభుత్వ విచారణ



జరిపించాలని అన్నారు. దయాగ్నిక్ సెంటర్ ల పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. పరీక్షల పేరుతో విచ్చలవిడిగా డబ్బులు వసూళ్లను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పి వై ల్ రాష్ట్ర కమిటీ లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 15 నుండి 30 వరకు సర్వే చెయనున్నామని అన్నారు.అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీ గా ఉన్న డాక్టర్స్. నర్సులు. ల్యాబ్ టెక్నిషన్ పోస్టు భర్తీ చెయ్యాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.

## ఎంపీడీవోను స్వాగతించిన టియుడబ్ల్యూజే (హెచ్143)

*కేసముద్రం నవంబర్ 23 ప్రభాతవార్తకేసముద్రం*



మండలం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జే క్రాంతి ని కేసముద్రం మండల టీయూడబ్ల్యూజే హెచ్ (143) యూనియన్ అధ్యక్షులు ఎసల్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గాజుల రవి,సభ్యులు చంద్రగిరి వంశీ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

## దేవస్థానంలో హలాల్ నిషేధించాలి

*కొత్తగూడ నవంబర్ 23 ప్రభాత వార్త :*

దేవస్థానంలో హలాల్ నిషేధించాలని మానుకోట జిల్లా కార్యదర్శి మెరుగు నరేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీగుండెడు ముసలమ్మా తల్లి దేవస్థానం నందు మండల అధ్యక్షులు గంగాపురపు చంద్రదీప్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా హాజరు అయిన మానుకోట జిల్లా కార్యదర్శి మెరుగు నరేష్ మాట్లాడుతూ దేవస్థానం లో హలాల్ నిషేధం అంటూ నినాదలు చేస్తూ హిందువులు హిందూ దేవాలయాలలో హలాల్ నిషేదించాలని అన్నారు. అమ్మవారి సమక్షంలో హలాల్ చేస్తే మొక్కిన మొక్కు అమ్మవారికి చెందవు అని, అలాగే హిందువులు అందరు హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మానుకోట జిల్లా విశేష సంపార్క శ్రీ మైన రోహిత్ కుమార్,భజరంగ్ దళ్ కొత్తగూడ, గంగారం మండల ప్రఖండ గూడూరు దుర్గాప్రసాద్, కార్యకర్తలు చంద్రమోహన్, పాకాల మునిందర్ పాల్గొన్నారు.




## బిజెపి నాయకుల విజయోత్స సంబరాలు

*కొత్తగూడ నవంబర్ 23 ప్రభాతవార్త :*



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన భారతీయ జనతాపార్టీ కూటమి ఈ సందర్భంగా కొత్తగూడ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు కొత్తగూడ మండల కేంద్రంలో ని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యాదగిరి మురళి మాట్లాడుతూ శనివారం రోజు జరిగిన మహారాష్ట్ర ఎన్నికల లెక్కింపు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఎన్డీఏ కూటమి విజయ దుందుభి మోగించింద న్నారు. 227 స్థానాల్లో చారిత్రాత్మక విజయం సాధించిన బిజెపి మండల కేంద్రం లో విజయోత్సవాల లో బాగంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశావ ఎన్నారు . భారతదేశం లో ఎన్నిక ఎక్కడైనా బిజెపి గెలుపే లక్ష్యం ంగా నరేంద్రమోడీ పరిపాలనను ఆకాంక్షిస్తూ విజయాలను అందిస్తున్నందున రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా బిజెపి అధికారం దిశ గా ముందుకు పోతున్నందున రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కూడా గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుచూ బిజెపి తెలంగాణ లో అధికారం చేపడితే డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల అనేక ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి,విద్య,ఉపాధి మోలిక సదుపాయాల కల్పన నేరుగా జరిగి తెలంగాణ అభివృద్ధి చెందుతుంది కావున గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు వికసిత భారత్ లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్నందున మనం సైతం బిజెపి కి మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పొడిశెట్టి. రవీందర్, గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, తోటకూరి.మధు, బోనాల.ప్రవీణ్ చారి, గుగులోత్.స్వామి నాయక్, మండల ఉపాధ్యక్షులు చేవ్వ.రాంచందర్, వజ్జ.రవి, గంగాపురం.బిక్షపతి, కుందే. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి క్లాస్మేట్స్ సాయం

*గూడూరు, నవంబర్ 23, ప్రభాతవాం*

మండలంలోని బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన అలువాల రాం బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని చిన్ననాటి స్నేహితులు శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. గూడూరు ఉన్నత పాఠశాలలో 1990 91 సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు రాంబాబు కుటుంబానికి అండగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు వారు సేకరించిన రూ 35 వేలకు రాంబాబు కూతురు కృప పేరున ఎఫ్ డి చేసిన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ పీరయ్య, సయ్యద్ కరీం, మహమ్మద్ రహీం, మేడి ప్రవీణ్, శ్రీలత, ఆశ, సదానందచారి, యాకన్న, బత్తుల వీరస్వామి, గుర్రం ప్రభాకర్ పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

*కొత్తగూడ నవంబర్ 23 ప్రభాతవార్త :*

కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని మైలారం గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన బాధవత్ బాజీ అను మహిళా అనారోగ్య కారణం తో శనివారం మృతి చెందింది నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ ఈర్య కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సిద్ధబోయిన లక్ష్మి నారాయణ, మండల నాయకులు ఇద్దరు కలిసి 50కిలోల బియ్యం బాజీ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో తండా పెద్దమనిషి బాధవతు యాంకు, మల్లెల లక్ష్మణ్, బానోత్ ఈర్య , బానోత్ వీరన్న , మాజీ సర్పంచ్ బానోత్ కమలమ్మ శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థుల ఎదుగుదలకు సోపానాలు

*కేసముద్రం నవంబర్ 23, ప్రభాతవార్త*




మండలంలోని కల్వల ఉన్నత పాఠశాలలో శనివారం 68వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ అండర్ 17 బాల బాలికల పోటీల ప్రారంభ సమావేశం పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం అగ్రికల్చరల్ మార్కెటింగ్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి విశిష్ట అతిథులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా చైర్మన్, జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుంచి వ్యయప్రయాసలకు ఓర్చుకొని విచ్చేసిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఆడాలన్నారు. . ముఖ్యంగా బాలికలను క్రీడలలో పాల్గొనేలా చూడాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. క్రీడలకు సహకరించిన మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి ని, ఆర్థిక దాతలైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి ని, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లింగాల పిచ్చయ్య, పూర్వ విద్యార్థి భూక్య రామచంద్రనాయక్, పోడిటి దినేష్ గార్లను ఘనంగా సన్మానించారు. తదనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్ రెడ్డి అధికారికంగా క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించగా మొదటగా నిజామాబాద్ వర్సెస్ వరంగల్ జట్లు ఆడాయి. ఇంకా ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని జె. క్రాంతి, కేసముద్రం ఎస్సై మురళి, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ మండల శ్రీరాములు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పరిశీలకులు పివి రమణ, కృష్ణమూర్తి, రమేష్, ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జి .సత్యనారాయణ, ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంట పుష్పలత, ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మార్గం మోనిక, వివో మాదాటి కళావతి,టోర్నమెంట్ కన్వీనర్ పిడి కొప్పుల శంకర్, సిహెచ్ ఐలయ్య, కొమ్ము రాజేందర్, విజయ్ చందర్, పాఠశాల ఉపాధ్యాయులు బి సత్యనారాయణ, తండా సదానందం, వి నాగేందర్, ఆర్ బిక్షపతి, ఎం ఏకాంబరం, వి రాజేంద్ర చారి, బి.బాలసౌరెడ్డి, కే రాములు, కె. పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి. రాము, జి నాగరాజు, ఏ.లింగయ్య, సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు .నవీన్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్ కం మేనేజర్లు, అఫీషియల్స్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు

# చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.571 కోట్ల కేటాయింపు..

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త:**

చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.571 కోట్ల కేటాయింపు. రెండేళ్లలో 45 వేల ఎకరాలకు సాగునీరుమంథని శాసనసభ నియోజకవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం నాడు ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారుమొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు. గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది. మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి. ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెర్వు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి. రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోంది. డి 83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయి. అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది. కాలక్రమేణా మైనర్లలో పూడిక చేరడం లాంటి పలుకారణాల వల్ల నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్‌లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా విద్యాశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకారం దృష్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేకదృష్టి : మంత్రి సీతక్క

**ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :**

సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానం లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదారాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ అక్కేశ్వర్ రావు గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యధిక స్థాయి లో క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కు మంత్రిగా భాద్యతలు నిర్వర్తించడం నాకు ఎంతో సంతోషకరం అని అన్నారు. మన ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు మా ఆడబిడ్డలు, ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆపన్న హస్తం, వారి ఆరోగ్యం సంరక్షణ లో ఆత్మీయ నేస్తం అని అన్నారు. అధికశాతం మంది మహిళా ఉద్యోగులు ఉన్న మన శాఖలో రాష్ట్రం లో మాతా, శిశు మరణాలు తగ్గించాలనే పభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయి లో ఎన్నో కష్టనష్టాలకోర్చి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి మెరుగైన జీవనానికి పాటుపడుతున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలకు సరైన గుర్తింపు ఇవ్వాలని, ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరపున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ మరియు ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు. ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీ లేదనే ఉద్దేశం తో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటపడవచ్చని అన్నారు. రోగం వచ్చాక బాధపడేకన్నా రాకముందే దాన్ని నివారించడం చాలా ముఖ్యమని అన్నారు. గాలి, నీరు, నేల ఇలా పంచభూతాలు కలుషితం అవుతున్న ఈరోజుల్లో తినే ఆహారం లో జరిగే కల్తీ వల్ల చాలా వరకు ప్రమాదకరమైన క్యాన్సర్లు వస్తున్నందున ప్రజలంతా నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఎంత ఉత్సాహంగా పనిచేయాలన్న సరైన ఆరోగ్యం లేనిదే సాధ్యంకాదు కావున ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనిషి ఏ లక్ష్యాలు సాధించాలన్నా, ఎంత ఉన్నతంగా ఎదగాలన్న, ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమైన అంశం. నా ప్రియతమ సోదరీమణులు అయిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు మరియు జిల్లాలోని మహిళామణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవాలని కోరారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎంతో కృషి చేస్తున్న మా అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కె .శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మా అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తో మాతృ హృదయంతో స్పందించి ఇంతగొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రివర్యులు సీతక్క గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, బీ హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులకు విద్య తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**

వరంగల్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలవుతున్నది అనే తీరు పైన వరంగల్ మండల పరిధిలోని మట్టేవాడ, గిర్మాజీ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మట్టేవాడ గిర్మాజిపేట హైస్కూలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందులో ఉన్న ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సరైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లేదని, వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అందుకు గల కారణాలను పరిశీలించవలసిందిగా డిఈఓ జగదీశ్వర్ ను అదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించి పాఠశాలల్లో చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం గమనించి చుట్టు పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని నీటి ట్యాంక్ లీకేజీని గమనించిన కలెక్టర్ లికేజిని అరికట్టుటకు నివేదికలు సమర్పించి నీటి వృదాను అరికట్టాలని సూచించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో వారి భవిష్యత్తు లో మీరేం అవ్వాలనుకుంటున్నారు అనే అంశాలతో పాటు పిల్లల భవిష్యత్తు ఆలోచనల పైన వారితో సంభాషించారు. పాఠశాలలోని వంటగదిని, వంట సామాగ్రి నిల్వల గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. శనివారం పిల్లల కోసం తయారు చేసిన మధ్యహ్నం భోజనం ను నిషితంగా పరిశీలించారు. ఇప్పటికైనా పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో వరంగల్ తాహాసిల్దార్ ఇక్బాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యజమాన్యం వారి వెంట ఉన్నారు.



# డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి


## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ జరుగుతున్న కంప్యూటరీకరణ కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా వెబ్‌సైట్ పనితీరుపై ఆరాతీశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ డేటా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఎలాంటి తప్పులు లేకుండా సరైన విధంగా హౌస్ లిస్టింగ్ ప్రకారం అన్ని కుటుంబాల పూర్తి వివరాలను నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు సూచించారు. అవసరమైతే ఆన్‌లైన్‌కు కావాల్సిన మరిన్ని అదనపు కంప్యూటర్‌లను వెంటనే ఏర్పాటు చేయించాలన్నారు. ప్రతీరోజు 45వరకు ఫార్మ్‌ల కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాకులకు అనుగుణంగా కంప్యూటర్ తో పాటు ఆపరేటర్లను తీసుకొని సర్వే ఫార్మ్‌లను ఇవ్వాలన్నారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ పాల్గొన్నారు.



## కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలను సందర్శించే భక్తుల కోసం ప్రత్యేక పంచారామ దర్శన యాత్రకు సూపర్ లగ్జరీ బస్సులు



ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

నవంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం :కార్తీక మాసంలో భక్తులు పౌర్ణమి రోజుల్లో శైవ క్షేత్రాలను దర్శించుకోవడం ప్రశస్తి. దీనికి అనుగుణంగా వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ.డి.విజయ భాను భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచారు. నవంబర్ 27 తేదీ న హన్మకొండ బస్సు స్టేషన్ నుండి ప్రత్యేక పంచారామ దర్శన యాత్ర కు సూపర్ లగ్జరీ బస్సు నడపనున్నారు. ఈ యాత్రలో భక్తులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధి చెందిన పంచారామ క్షేత్రాలు అయిన అమరావతి అమరలింగేశ్వర స్వామి, భీమవరం శ్రీ సోమేశ్వర స్వామి, పాలకొల్లు క్షీర లింగేశ్వర స్వామి, ద్రాక్షారామం భీమేశ్వర స్వామి, సామర్లకోట భీమేశ్వర స్వామి దర్శించు కోవచ్చును. ఒకే రోజు ఐదు శైవ క్షేత్రాలను దర్శించుకోవడం ద్వారా భక్తులు చాలా ఆధ్యాత్మిక అనుభవాలు పొందవచ్చు. ప్రతి క్షేత్రం ప్రత్యేకమైన ఉత్సవాలు, పూజలు, మరియు అనేక దివ్య కథలతో నిండివుంటాయి. ఈ యాత్ర బుధవారము సాయంత్రం 06.00 గంటలకు హన్మకొండ బస్సు స్టేషన్ నుండి ప్రారంభమై గురువారం అన్ని క్షేత్రాల దర్శనం అనంతరం తిరిగి శుక్రవారము ఉదయము హన్మకొండ చేరుకుంటుంది. ..సూపర్ లగ్జరీ సర్వీస్ చార్జీల వివరములు పెద్దలకు రూ.2300/ మరియు పిల్లలకు రూ.1400/. టికెట్ బుకింగ్ కోసం సర్వీస్ నంబర్ 94444 ద్వారా ఆన్లైన్‌లోద్వారా టికెట్ బుక్ చేసుకోవచ్చు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ.డి.విజయ భాను గారు కోరారు.ఈ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 7382 855492, 9959226056, 9959226047 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు, అని టీఎస్ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ.డి.విజయ భాను గారు తెలిపారు.

## నవంబర్ 28 నుండి 30 తేదీలలో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్లు

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి



నవంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం :

నవంబర్ 28 నుండి 30వ తేదీలలో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్లు హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిణి ( డి.ఎల్. బి .వి .పి)2024 మరియు ఇన్స్పైర్ అవార్డుల మూల్యాంకనం మరియు ప్రాజెక్టు ప్రదర్శన2023 లను నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి తెలిపారు. ఇట్టి రెండు ప్రదర్శనలకు హనుమకొండలోని ప్రశాంత్ నగర్ తేజస్వి ఉన్నత పాఠశాల వేదిక కానున్నది. ఇన్స్పైర్ అవార్డులకు గాను ఎంపికైన 120 మంది విద్యార్థులు వారు గత సంవత్సరం నామినేషన్ చేసుకున్న అంశాలలో ఎటువంటి మార్పు లేకుండా తమ ప్రదర్శనలతో తప్పనిసరిగా హాజరుకావాలని, అలాగే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనికి ముందుగా గూగుల్ ఫారం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయినందున అట్టి విద్యార్థులందరూ తాము నమోదు చేసుకున్న ఉప అంశాల వారీగా ప్రదర్శనలను రూపొందించుకొని హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు ఒక ప్రదర్శనతో అట్టి విద్యార్థి ఒక్కరినే ప్రదర్శనకు తీసుకొని రావాల్సిందిగా సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందన్నారు విద్యార్థులు తమ ప్రదర్శనల వెంట ముందుగానే అందజేయబడ్డ రిజిస్ట్రేషన్ ఫారం నింపి సంబంధిత ప్రధానోపాధ్యాయునిచ్చే సంతకం చేయించి విద్యార్థి లేదా గైడ్ ఉపాధ్యాయుడు తేదీ 28 11 2024 న మధ్యాహ్నం నుండి సాయంత్రం నాలుగున్నర నిమిషముల వరకు ప్రదర్శన ప్రాంగణం అయినా తేజస్వి ఉన్నత పాఠశాల యందు హాజరై కేటాయించిన స్థలంలో ప్రదర్శనను అమర్చుకోవాలని సూచించారు. తేదీ 29 11 2024 నా ఉదయం 9 గంటలకు గైడ్ ఉపాధ్యాయునితో పాటు ప్రదర్శన పోటీకి హాజరు కావాల్సి ఉంటుందని వివరించారు తేదీ 30 11 2024 న సాయంత్రం మూడు గంటలకు ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు సర్టిఫికెట్లు అందజేయబడుతాయి. ఇట్టి ప్రదర్శనలను తిలకించడం కోసం తేదీ 29112024 న హనుమకొండ, కాజీపేట, ఐనవోలు హసన్ పర్తి, దామెర, ధర్మసాగర్, ఆత్మకూర్, నడికుడ మండలాలు మరియు తేదీ 30112024 నా మధ్యాహ్నం లోగా భీమదేవరపల్లి వేలేరు పరకాల ఎలుకతుర్తి కమలాపూర్ శాయంపేట మండలాల నుండి విద్యార్థులను ప్రదర్శనలకు తీసుకొని రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులను కోరారు. పోటీకి హాజరయ్యే విద్యార్థులకు ఈ ప్రదర్శనలో భాగంగా ఒకరోజు సెమినార్ సుస్థిర భవిష్యత్ మరియు ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు (మిల్లెట్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అండ్ హెల్త్) అనే అంశంపై ఒక రోజు సెమినార్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి తెలిపారు ఇదే ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయులు, ఛాత్రోపాధ్యాయులు (బి.ఈ.డి, డి.ఈ.డి) తయారుచేసిన బోధనోపకరణములను ప్రదర్శన పోటీలో ఉంచవచ్చని ఇట్టి అంశాలకు తేదీ 28112024 ననే రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రదర్శనలను అమర్చుకోవాలని తెలిపారు.

## మాలల సింహగర్జన విజయవంతం చేయండి

పర్వతగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త

పర్వతగిరి మండల అంబేద్కర్ కూడలి వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం మాలల సింహ గర్జన గోడ పత్రికలను ఆవిష్కరించారు.అనంతరం ముఖ్య అతిథులుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కదారి కుమార్ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాలల ఆత్మగౌరవం కోసం తమ ఉనికి కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని ఎందులో తాము తీసిపోమని మాలల అస్తిత్వానికి ప్రమాదం వాటిల్లుతుంది.కావున డిసెంబర్ 1 మాలల సింహ గర్జనకు మాల కుల బంధవులు, మేధావులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. మాలల ఐక్యత సాటి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అలాగే ఎస్సీల జనాభా దామాషా ప్రకారం 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ ఏశారు.

## ఘనంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

.నూతనకల్.. నవంబర్ 23 ప్రభాతవార్త.

.అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ అనా న్నరు. శనివారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామం లోని వారి స్వగృహంలో కుమారుడు కోడలు గుర్రం శ్రీధర్ గౌడ్,లావణ్య దంపతుల కుమార్తె చిన్నారి మనోజ్ఞ మొదటి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప,శివ మాల ధారణ స్వాములచే స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, అభిషేకాలు,అంగపూజ,అష్టోత్తర శతనామావళి, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురు స్వాములు లింగాల మల్లేష్,లింగాల రామచంద్రయ్య,వెంకటయ్య, వెంకన్న,అనంతుల లింగమూర్తి, ఆంజనేయులు ,నారగాని య ాకస్వామి,పసుల రవి యాదవ్,నారగాని రాజేష్,శీలం మధు,గుండా భరత్,అనంతుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పై కళా ప్రదర్శనలు

శాయంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :



ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుల బృందం శనివారం శాయంపేట, పత్తిపాక, ప్రగతి సింగారం గ్రామాల్లో కళా ప్రదర్శన నిర్వహించారు. ఆటపాటలతో కళాకారులు ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మైస ఎర్రన్న, దుప్పటి రవి, యాకూబ్, ఖలీల్ పాషా, స్వప్న, శ్యామల, బండారి అనిత, రజిత పాల్గొన్నారు.

## ఏం జె ఎఫ్ రాయపర్తి మండల అధ్యక్షునిగా ఎలయ్య.

**మాదిగ జర్నలిస్టుల ఫోరం రాయపర్తి మండలం అధ్యక్షునిగా గమనం ఎల్లయ్య నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకి ధన్యవాదాలు ఏం జె ఎఫ్ మండల అధ్యక్షులు గిద్దే ఎల్లయ్య**

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్23



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మాదిగ జర్నలిస్టుల పోరం మండల స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి పాల్గొని మాదిగ జర్నలిస్టుల పోరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి మాట్లాడుతూ,డిసెంబర్ 19న హైదరాబాదులో నిర్వహించబోయే రాష్ట్ర సదస్సుకు మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల, నియోజకవర్గ,సభ్యులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో జర్నలిస్టుల హక్కుల సాధనకై మాదిగ జర్నలిస్టుల ఫోరం జాతీయ కమిటీ తరఫున అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ప్రకటించాలని ఆ సమావేశంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం తీర్మానం చేయబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎం జి ఎఫ్ మండల కమిటీ అధ్యక్షులుగా గిద్దే ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బిర్రు నాగరాజు, కోశాధికారిగా ఐత లక్ష్మణ్ ని నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు గిద్దే ఎల్లయ్య మాట్లాడుతూ, నా మీద అభిమానంతో నమ్మకంతో ఉంచి మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా, రాష్ట్ర, జాతీయ,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చలికాలం వచ్చింది ఆరోగ్యం జాగ్రత్త.

### ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల డాక్టర్ సాయికృష్ణ.

శాయంపేట , నవంబర్ 23, ప్రభాతవార్త



:చలికాలం ఆరోగ్యం పై జాగ్రత్తలు వహించాలని వహించాలని శాయంపేట ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల డాక్టర్ సాయికృష్ణ ప్రజలకు సూచించారు.ముఖ్యంగా పిల్లలు వృద్ధులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని వెల్లడించారు. చిన్నపిల్లలకు ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వల్ల నిమోనియా బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,గాలి ద్వారా శరీరంలోకి సూక్ష్మజీవులు ప్రవేశించి తెల్ల రక్త కణాలు నిర్వీర్యం కావడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుందని అన్నారు. పిల్లలు స్వెటర్లు, చెవులకు టోపీ, కాళ్ల చేతులకు సాక్సులు, బ్లౌజులు వేసుకోవాలని సూచించారు.చిన్నారులతో తెల్లవారుజామున రాత్రి సమయంలో ప్రయాణించే ప్రయాణాలు చేయవద్దని అన్నారు. అస్తమ ఉన్నవారు చలికాలంలో త్వరగా లేవద్దన్నారు.రాత్రి సమయంలో కిటికీలు తలుపులు వేసి వెచ్చదనం ఇచ్చే హై వోల్టేజ్ బల్బులు వినియోగించాలని ప్రజలను కోరారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూచించారు.

## ఐక్య పోరాటాలతోనే రాజ్యాధికారం సాధ్యం

మరిపెడ,నవంబర్23,(ప్రభాతవార్త):



సిపిఎం పార్టీ కార్యకర్తల ఐక్యపోరాటాలతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అలువాల వీరయ్య అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరిలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం పూర్తి అయినా ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని విమర్శించారు. ఎప్పటికైనా అమలు చేయకపోతే సిపిఎం పార్టీ పక్షాన ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, కమిటీ సభ్యులు బానాల రాజన్న, బొడపట్ల రాజశేఖర్, మమత, రమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు గుర్తింపు

మరిపెడ,నవంబర్23,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలో గంజాయి కేసులో 11కన్విక్షన్స్, 39మందికి జైలు శిక్ష విధించడంలో కృషిచేసిన మరిపెడ ఎస్సై సతీష్‌కుమార్‌కు శనివారం రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, తొర్రూరు డిఎస్పి కృష్ణకుమార్, మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్‌లు ఎస్సై సతీష్‌కుమార్‌ను అభినందించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కురవి,నవంబర్23,(ప్రభాతవార్త):



మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కా అనంతరెడ్డి ఇటీవల అకాల మరణం చెందగా శనివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అదేవిధంగా మండలంలోని నేరడ శివారు మేఘ్యాతండాలో గుగులోతు రవినాయక్ తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో పాడిగేదె మృతి

బయ్యారం,నవంబర్23,(ప్రభాతవార్త):



మండలంలోని గంధంపల్లి గ్రామానికి చెందిన రైతు యార్లగడ్డ శివరామకృష్ణక చెందిన పాడిగేదె శనివారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. రోజుమాదిరిగానే ఉదయం మేతకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో వ్యవసాయ బావి మోటారు విద్యుత్ వైరు తగులడంతో షాక్‌కొట్టి అక్కడికక్కడే మృతిచెందినట్లు కొత్తపేటకు చెందిన పశువైద్యాధికారి భూక్య లక్ష్మీ తెలిపారు. పాడిగేదె మృతితో రైతుకు రూ.1లక్షా 20వేలు నష్టం వాటిల్లిందని పాడిగేదె జీవనాధారం అని రైతు కన్నీటి పర్యాంతం అయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది ప్రకాష్‌రెడ్డి, రామ్‌దేవ్ తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

కురవి,నవంబర్23,(ప్రభాతవార్త):



రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి, నేరడ గ్రామాల్లో ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రైతుపక్షపాతి అన్నారు. రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా రైతు పండించిన పంటకు రూ.500బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి వీరభద్రం గౌడ్, సురేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, కొర్ని రవీందర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు సదానందం

భూపాలపల్లి (గణపురం) నవంబర్ 23 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ధర్మారావుపేట ఆయుర్వేద వైద్యశాల వైద్యులు సదానందం అన్నారు. యోగ కేంద్రాన్ని శనివారం డాక్టర్ సదానందం అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భరత్ లో భాగంగా ఈ జిల్లాలో మెదటి విడతలో 8 యోగ సెంటర్ లు రాగ అందులో ధర్మారావుపేట సెంటర్ ఒకటని తెలిపారు. యోగ కేంద్రం నిర్వహణలో భాగంగా పురుషుల విభాగానికి పూజారి విజయభాస్కర్ మహిళా విభాగానికి వసంత యోగ మాస్టర్ లుగా ప్రభుత్వం నియమించింది అన్నారు.ఈ యోగ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆకుల సుభాష్ వాల నర్సింగ రావు ఆకుల రవీందర్ పోతుల విజేందర్ ఆకుల సదానందం దామోదర్ జలపాపు సాయిలు దూలం శంకర్ గండు శ్రీధర్ శ్రీనివాస్ బెనికె రాజు పాలకుర్తి సుభాష్ గంపల వేణు గండె ప్రకాష్ పూజారి బాబు కటకం స్వామి సింగం రాజ వీరు బొల్లం రాజమౌళి కుమార్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడివో

పర్వతగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త



పర్వత గిరి మండలంలోని అంగన్వాడీ సెంటర్‌లను స్థానిక ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే బాలింతలు, గర్భినీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల హాజరు శాతాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూడబ్ల్యూ టీచర్ మంజుభార్గవి, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

## విస్డం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

పర్వతగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు విద్యార్థుల ఆనందోత్స వాలు,కోలాహల మధ్య అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలు లయన్స్ క్లబ్ పర్వతగిరి శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా మారడానికి విద్య అతి ముఖ్యమని,చదువుతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలు ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు శనివారం పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్స వం లాంటివి విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అతి ముఖ్యమని భారతదేశంలో ఎందరో మహనీయులు ఉన్నారని వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మెమోంటోలు ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## స్వేరోస్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్

### -విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణి

పర్వతగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని కొంకపాక ఉన్నత పాఠశాలలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ.బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు, కొంకపాక ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, పాఠశాల లైబ్రరికి కొన్ని పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా యంఈవో లింగారెడ్డి, హెచ్ఎం బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారె జయరాజ్, కందికట్ల ప్రవీణ్‌లు మాట్లాడుతూ పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే ఆయుధమని అన్నారు. గ్రామ ప్రాంత పేద విద్యార్థులను కుల, మతాలకు అతీతంగా ఉన్నత స్థాయిలో నిలపడమే స్వేరో నెట్వర్క్ యొక్క లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్, బానోతు రమేష్, ఎద్దు రాహుల్, మండల నాయకులు డి.సంతోష్, డి.సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

## మెను ప్రకారం ఆహారాన్ని అందించాలి

పర్వతగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త



విద్యార్థినిలకు మెను ప్రకారం ఆహారం అందించాలని తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్‌ను ఆయన పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.